# ప్రజా తపన

prajathapana.com

News that matters




సుఖమయం, శుభదాయకం, అయిన లోకం సామాజిక ప్రగతి, వేడి మంచు, నల్లని వెలుగుల్లా అసంబద్ధమైనవే. అనర్థాలను సృష్టించని భౌతిక అభివృద్ధి ఉండదు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 23 శుక్రవారం 03 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# “మనం సాధించుకోగలిగే అంశాలకు సాధించుకోలేనివి అవరోధం కాకూడదు”

## జి-20 విదేశాంగ మంత్రులనుద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ :**

‘ఎదుగుదలకూ, సామర్థ్యానికీ మధ్య సరైన సమతుల్యతకు ఒకవైపు, కోలుకోవటం కోసం మరోవైపు కీలకపాత్ర పోషించాల్సిన బాధ్యత జి-20 ది” జి-20 విదేశాంగమంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో సందేశమిచ్చారు. జి-20 అధ్యక్ష బాధ్యతలు నెరపుతున్న భారతదేశం ‘ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు’ భావను ఎంచుకోవటానికి కారణాన్ని ప్రస్తావించారు. లక్ష్య నిర్దేశంలోనూ, కార్యాచరణలోనూ ఐక్యమత్యపు అవసరాన్ని ఈ భావన నొక్కి చెబుతుందన్నారు. ఉమ్మడి లక్ష్య సాధనకోసం అందరూ దగ్గరవటమనే స్ఫూర్తిని ఈరోజు సమావేశం ప్రతిబింబిస్తున్నదన్నారు.



నేటి ప్రపంచంలో బహుళ పక్ష వాదం సంక్షోభంలో పడినమాట నిజమని అందరూ ఒప్పుకోవాల్సిందేనన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత రెం వచ్చిన ప్రపంచ పాలన అనే నిర్మితి రెండు విధులు నిర్వర్తించాల్సి ఉందని, పోటీ ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించటం ద్వారా భవిష్యత్ యుద్ధాల నివారణ వాటిలో మొదటిదని, ఉమ్మడి ప్రయోజనాల మధ్య అంతర్జాతీయ సహకారం సాధించటం రెండోదని అన్నారు. గత కొద్ది సంవత్సరాల్లో ఎదురైన అనుభవాలు - ఆర్థిక సంక్షోభం, వాతావరణ మార్పు, కరోనా సంక్షోభం, తీవ్రవాదం, యుద్ధాలు చూస్తుంటే ప్రపంచ పాలన తన రెండు విధులలోనూ విఫలమైందని రుజువైందని ప్రధాని అన్నారు. ఈ విషాదకర వైఫల్యం ఫలితాలను ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలే ఎదుర్కుంటున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. అనేక సంవత్సరాల పురోగతి అనంతరం ఈరోజు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో వెనకడుగు వేసే ప్రమాదంలో ఉన్నామని గుర్తు చేశారు. అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలు తట్టుకోలేనంత రుణం ఊబిలో ఉండి తమ ప్రజలకు ఆహార, ఇంధన భద్రత కల్పించటానికి కష్టపడుతున్నాయన్నారు. ఇవే దేశాలు ఒకప్పుడు ధనిక దేశాల వలన ఏర్పడిన గ్లోబల్ వార్మింగ్ బాధిత దేశాలేనని చెబుతూ, అందుకే జి-20 అధ్యక్ష బాధ్యతల్లో భారతదేశం ఈ సమస్య బారిన పడిన దేశాల గొంతుకగా నిలవబోతోందని స్పష్టం చేశారు. తీవ్రంగా ప్రభావితమైన వారి మాట వినకుండా ఏ బృందమూ అంతర్జాతీయ నాయకత్వం చేపట్టటానికి తగదని కూడా ప్రధాని విస్పష్టంగా తేల్చి

(మిగతా 2లో)



## ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు కీలక తీర్పు

**న్యూ ఢిల్లీ :**

ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ కోసం ఓ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. ఆ ప్యానెల్ లో ప్రధానమంత్రి ప్రధాన ప్రతిపక్ష నేత చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా ఉండాలని తెలిపింది. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ ప్యానెల్ చేసిన సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషన్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి మాత్రమే నియమించాలని స్పష్టం చేసింది. ఇలా చేయడం వల్ల

(మిగతా 2లో)

# ముంబైలో హై అలెర్ట్..

### జల్లెడ పడుతున్న పోలీసులు

**ముంబై :**

దేశ ఆర్థిక రాజధాని ముంబైను సర్ఫరాజ్ అనే టెర్రరిస్టు వణికిస్తున్నాడు. పాక్ కు చెందిన ఉగ్రవాది సర్ఫరాజ్ మెమన్ ముంబైలో తిరుగుతున్నారని ఎన్ఐఏ సమాచారం ఇచ్చింది. ఈ మేరకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. ముంబై పోలీసులతో

(మిగతా 2లో)





## ధర్నా చేస్తే రూ.20వేలు ఫైన్, హింసకు పాల్పడితే అడ్మిషన్ రద్దు..!

### జేఎన్‌యూ కీలక నిర్ణయం..

**న్యూ ఢిల్లీ :**

దేశ రాజధాని ఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై యూనివర్సిటీలో అనధికారిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షను అమలు చేయనుంది. వర్సిటీ ప్రాంగణంలో ధర్నాలు చేసే విద్యార్థులపై రూ. 20 వేల నుంచి రూ. 30 వేల జరిమానా విధించనుంది. అదేవిధంగా హింసకు పాల్పడితే అడ్మిషన్ రద్దు చేయాలని విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఈ మేరకు 10 పేజీల ‘విద్యార్థుల క్రమశిక్షణ- ప్రవర్తన నియమావళి’ని జేఎన్‌యూ విడుదల చేసింది. ఇందులో ధర్నాలు, ఫోర్జరీ వంటి వివిధ రకాల చర్యలకు శిక్షలు,

(మిగతా 2లో)

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడమే లక్ష్యం

**సీఎం జగన్ విజ్ఞప్తి మేరకు 46 దేశాల ప్రతినిధుల రాక**

**14 కీలక రంగాల్లో పెట్టుబడులపై దృష్టి**

**పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా సహకారం**

**మంత్రి గుడివాడ అమర్నాథ్**



**విశాఖపట్నం**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నం వేదికగా నిర్వహించబోయే గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ద్వారా రూ.2లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, తద్వారా యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. విశాఖలోని జీఐఎస్ వేదిక వద్ద గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కార్యక్రమ వివరాలను వెల్లడించారు. “ఏపీ ప్రభుత్వం తరపున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ రేపు ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సదస్సుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చివరి దశకు వచ్చాయి. మరికొద్ది సేపట్లో సదస్సు ప్రాంగణం అంతా సెక్యూరిటీ లైజన్ లోకి వెళ్లిపోతుంది. ఇప్పటికే ంటలజీనిబిజీణవ.జీజూ.తిని లో 14వేల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. రేపు వచ్చే డెలిగేట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఒకరోజు ముందుగానే రిజిస్ట్రేషన్లు మొదలు పెట్టడం జరిగింది. సీఎం జగన్ ఈ రోజు సాయంత్రం విశాఖకు చేరుకుంటారు. ఆ తర్వాత సీఎం రేపు జరగబోయే సదస్సుకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రేపు 10.15 గంటలకు సీఎం జగన్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సదస్సును లాంఛనంగా ప్రారంభిస్తారు. వివిధ దేశాలకు చెందిన అంబాసిడర్స్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు రానున్నారు. రాబోయే ప్రముఖుల అందరి సమక్షంలో ఇనాగురల్ సెషన్ రేపు 2 గంటల ఉంటుంది. అదేవిధంగా రేపు కొన్ని ఎంవోయూలు చేయడానికి నిర్ణయించక ున్నాం. ఇక్కడ ఏర్పాటు చేసిన 150 పై చిలుకు స్టాల్స్ కు

(మిగతా 2లో)

# అయోధ్యలో మసీదుకు త్వరలోనే నిర్మాణం

**అయోధ్య :**

అయోధ్య లోని ధనీపూర్ గ్రామంలో మసీదు నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ వారంలో జరుగనున్న అయోధ్య డవలప్‌మెంట్ అథారిటీ సమావేశంలో ఈ మేరకు ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు ఇండో-ఇస్లామిక్ కల్చరల్ పౌండేషన్ ట్రస్టు ప్రతినిధి ఒకరు బుధవారంనాడు తెలిపారు. తొలుత స్థలం వేరేచోట కేటాయించడంలో

(మిగతా 2లో)



# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ బలపనూరు విజేతకు సన్మానం



విజయవాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ లో సింహాద్రిపురం మండలం బలపనూరు జెడ్పి. హైస్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి గోండులు హరి జస్మిత కు మూడవ స్థానంలో నిలిచింది.జస్మిత ను, గైడ్ గా వ్యవహరించిన %జూ%.సంధ్యారాణి ఫిజిక్స్ ఉపాధ్యాయరాలు ను జనవిజ్ఞాన వేదిక తరుపున జిల్లా కమిటీ మెంబర్ నక్కలపల్లె కొండారెడ్డి గురువారం ఇరువురినిసన్మానించారు...

ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం మరియు సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆంధ్రవిశ్వకళాపరిషత్ డా బి అర్ అంబేద్కర్ అసెంబ్లీ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలియజేసారు.ప్రాచీన కాలంలో స్త్రీలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో పాటు ఆస్థి హక్కు కూడ ఉండేదని మధ్యయుగంలో కొంతమంది స్వార్ధపరులు తమ పబ్బం గడుపుకోవటానికి స్త్రీని విలాస వస్తువుగా భోగవస్తువుగా భావించేటట్లు చేసారని కాలక్రమంలో సమాజంలో స్త్రీ క్రింది స్థాయిదనే దురభిప్రాయం వెళ్ళూనుకుందన్నారు. ఇది చాలా దురదృష్టకరమని దానిని రూపుమాపవలసిన అవసరం ప్రతివ్యక్తి పై ఉందన్నారు. ప్రతి వ్యక్తి రక్తంలో తన రక్తం ప్రవహింపజేసే స్త్రీ మహోన్నతమైనదని, పూజనీయురాలని అటువంటి స్త్రీ గూర్చి ప్రతి ఒక్కరూ చర్చించవలసిన అవసరం ప్రస్తుతం ఉందని,దుర్భర జీవితాలను అనుభవిస్తూ ప్రేమను పంచగల మహోన్నత వ్యక్తిత్వం స్త్రీకి మాత్రమే సాధ్యమని కాని వారి జీవితాలు ఎక్కడవేసిన గొంగళి అక్కడనే అన్న చందాన ఉండటం చాలా బాధాకరమని వాళ్ళు అన్ని రంగాలలో సామాజిక ప్రగతి సాధించవలసిన అవసరం ఉందని అందుకే తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చేయాలని సంకల్పించామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి,గౌరవ అతిథిగా రెక్టార్ ఆచార్య కె సమత ,విశష్ట అతిథిగా ఆర్ట్స్ %ు% కామర్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు,ప్రత్యేక అతిథిగా ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య యన్ కిషోర్ బాబు,ఆత్మీయ అతిథులుగా డా బి ఆర్ అంబేద్కర్ లా కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య వి విజయలక్ష్మి, ఐ ఏ యస్ ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి శోభశ్రీ,ఫార్మసీ విభాగాధిపతి డా కృష్ణమంజరి పవార్ హాజరవుతున్నారని సమావేశానంతరం విశిష్ట మహిళా మణులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలియజేసారు.



"అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి వీసీ గారిని కలిసి ఆహ్వానం పలికిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు

# ముంబైలో హై అలెర్ట్..

(మొదటిపేజీ తరువాయి)

పాటు అన్ని దర్యాప్తు సంస్థలకు ఎన్ఐఏ సమాచారం అందించింది. పాక్ ఉగ్రవాద సంస్థ వద్ద సర్ఫరాజ్ శిక్షణ తీసుకున్నట్లు ఎన్ఐఏ తెలిపింది. స ఉగ్రవాది సర్ఫరాజ్ ఖాన్ కు సంబందించిన ఐడీ కార్డులను కూడా ఎన్ఐఏ పోలీసులతో పాటు వివిధ దర్యాప్తు సంస్థలకు పంపింది. సర్ఫరాజ్ ఖాన్ చైనా, పాక్ లో ప్రత్యేక శిక్షణ పొందాడని, చాలా ప్రమాదకరమని ఎన్ఐఏ పోలీసులు చెబుతున్నారు. సర్ఫరాజ్ మెమెన్ గురించి అంతటా అప్రమత్తమైతే.. మరో వైపు ఆకతాయిలో లేకపోతే నిజంగానే కుట్ర చేశారో కానీ.. సెలబ్రిటీల ఇళ్లకు వరుసగా బాంబు బెదిరిపులు వస్తున్నాయి. బాలీవుడ్ అగ్రనటులు అమితాబ్ బచ్చన్, ధర్మేంద్ర . ముఖేష్ అంబానీ ల ఇళ్లకు బాంబు బెదిరింపులు రావడంతోపాటు ముంబైలో ఒక్కసారిగా కలకలం రేపింది. అగ్ర నటుల నివాసం వద్ద బాంబులు పెట్టామంటూ మంగళవారం ఉదయం నాగ్‌పుర్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఆగంతకుడు ఫోన్ చేశాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే సంబంధిత ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. క్షణ్ణంగా పరిశీలించిన అనంతరం పేలుడు పదార్థాలు ఏమీ లభించలేదని ముంబై పోలీసులు ప్రకటించారు. అయితే బయటకు చెప్పడం లేదు కానీ.. అమితాబ్ బచ్చన్, ధర్మేంద్రతోపాటు యాంటిలియాలోని ముఖేష్ అంబానీ ఇంటికి కూడా బాంబు బెదిరింపు వచ్చినట్లు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బెదిరింపు కాల్స్ చేసిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటికే ఉగ్రవాది మెమెన్ అనుచరులు ముంబైలో సంచరిస్తున్నారనే వార్తలు నేపథ్యంలో వాణిజ్య మహానగరంలో భద్రత కట్టుదిట్టం చేశారు.. హై అలర్ట్ ను పోలీసులు ప్రకటించారు. ఈ బెదిరింపు కాల్స్ వెనుక సర్ఫరాజ్ మెమన్ ఉన్నారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు.. కానీ... ఆ ఉగ్రవాది ముంబైలో ఉన్నారని తేలడంతో మరింత టెన్షన్ రేపుతోంది. ప్రస్తుతం సర్ఫరాజ్ మెమన్ కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు. జనసమ్మర్థం ఉన్న ప్రాంతాలలో ఉగ్రవాది సర్ఫరాజ్ ఖాన్ దాడులు చేసే అవకాశముందన్న హెచ్చరికతో ముంబయిలో హై అలర్ట్ ప్రకటించారు. వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సర్ఫరాజ్ మెమన్ పెను విధ్వంసం సృష్టించే అవకాశముందని ఎన్ఐఏ అధికారులు అందరినీ అలెర్ట్ చేశారు. నిజంగా సర్ఫరాజ్ మెమన్ ముంబైలో ఉన్నాడా... లేకపోతే ఇతర చోట్లకు వెళ్లారా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# అయోధ్యలో మసీదుకు త్వరలోనే నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన జాప్యం, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం మరికొంత జాప్యం జరిగిందని చెప్పారు.ధనీపూర్ ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతను ఐఐసీఎఫ్ ట్రస్టుకు ఉత్తరప్రదేశ్ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు (యూపీఎస్‌సీడబ్ల్యూబీ) అప్పగించింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో మసీదు నిర్మాణం కోసం ధనిపూర్ గ్రామంలో 5 ఎకరాల స్థలాన్ని సున్నీ వక్ఫ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. 3,500 చదరపు మీటర్లలో మసీదు నిర్మాణ బాధ్యతను ఐఐసీఎఫ్ ట్రస్టుకు వక్ఫ్ బోర్డు అప్పగించింది. మసీదు స్థలంలో నాలుగు అంతస్థుల సూపర్ స్పెషాలిటీ ఛారిటీ హాస్పిటల్, 24,150 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కమ్యూనిటీ కిచెన్, 500 చదరపు మీటర్లలో ఒక మ్యూజియం, 2,300 చదరపు మీటర్లలో ఇండో-ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్‌ను కూడా నిర్మించనున్నారు.

# "మనం సాధించుకోగలిగే అంశాలకు సాధించుకోలేనివి అవరోధం కాకూడదు"

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు.
ప్రపంచం వేరు వేరుగా విభజితమైన సమయంలో ఈ సమావేశం జరుగుతోందని, విదేశాంగ మంత్రుల చర్చల మీద ఈనాటి భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం ఉండి తీరుతుందని ప్రధాని గుర్తుచేశారు. "ఈ ఉద్రిక్తతల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో మన అభిప్రాయాలు, దృక్పథాలు మనకుంటాయి" అన్నారు. అదే సమయంలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను ముందుకు నడుపుతున్న దేశాలుగా మనకు ఇక్కడ లేనివారి పట్ల కూడా బాధ్యత ఉందని గుర్తు చేశారు. "ఎదుగుదల, అభివృద్ధి, ఆర్థికంగా కోలుకోవటం, విపత్తులనుంచి కోలుకోవటం, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ నేరాలు, అవినీతి, తీవ్రవాదం, ఆహార, ఇంధన భద్రతలు లాంటి కీలక సమస్యలు, సవాళ్ళ మీద జి-20 తీసుకునే నిర్ణయాలకోసం ప్రపంచం ఎదురుచూస్తోంది" అని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ అంశాలన్నిటిలోనూ ఏకాభిప్రాయం సాధించి స్పష్టమైన ఫలితాలు సాధించే సామర్థ్యం జి-20 కి ఉందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. .మనం ఉమ్మడిగా పరిష్కరించగల సమస్యలకు సాధించలేని అంశాలు అడ్డు పడకుండా చూసుకోవాలని ఈ సందర్భం గా హితవు చెప్పారు. గాంధీ, బుద్ధుడు జన్మించిన నేలమీద మీరు సమావేశమవుతున్నందున భారత నాగరకత అందించిన విలువలనుంచి పొందిన స్ఫూర్తిని అందరూ అందుకోవాలని, విభజించే శక్తులమీద కాకుండా కలిపి ఉంచే వాటి మీద దృష్టిపెట్టాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.వేలాది మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమైన ప్రకృతి వైపరీత్యాలను, ఘోరమైన కోవిడ్ సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ, వీటివలన అంతర్జాతీయ సరఫరా గొలుసుకట్టు విచ్ఛిన్నమైందని అన్నారు. సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థలు సైతం అకస్మాత్తుగా రుణాల సుడిగుండంలో చిక్కుకొని ఆర్థిక సంక్షోభంలో పడటాన్ని ప్రధాని గుర్తు చేశారు. అందుకే మన సమాజాలు, మన ఆర్థిక వ్యవస్థలు, మన ఆరోగ్య వ్యవస్థలు, మన మౌలిక సదుపాయాలు మళ్ళీ వేగంగా కోలుకోవాలని ఈ అనుభవాలు మనకు స్పష్టంగా సూచిస్తున్నాయన్నారు. ఒకవైపు ఎదుగుదలకూ, సామర్థ్యానికీ మధ్యన సరైన సమతుల్యత సాధిస్తూ ఇంకోవైపు కోలుకోవటం మీద దృష్టిసారిస్తూ జి-20 ఒక కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ప్రధాని సూచించారు. కలసికట్టుగా పనిచేయటం ద్వారా మనం ఈ సమతుల్యత సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని తన ప్రసంగం ముగిస్తూ, ఉమ్మడి విజ్ఞత, సామర్థ్యం మీద తనకు పూర్తి విశ్వాసముందని, నేటి సమావేశం ప్రతిష్ఠాత్మకం, సమ్మిళితం, కార్యాచరణతో కూడినది, విభేదాలకు అతీతమైనదని నమ్ముతున్నట్టు ప్రకటించారు.

# ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు కీలక తీర్పు

(మొదటిపేజీ తరువాయి)

నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వంతో పాటు, ప్రధాన ప్రతిపక్షం, న్యాయ వ్యవస్థల ప్రమేయం కూడా ఉన్నట్టుంటుందని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ఎన్నికలు సక్రమంగా జరగాలంటే ఈసీ ల నియామక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కోర్టు పేర్కొంది. స్వచ్ఛమైన ఎన్నికలను నిర్వహించడమే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా లక్ష్యమని తెలిపింది. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సరళి స్వచ్ఛంగా లేకపోతే అది వినాశకరమైన పరిణామాలకు దారి తీస్తుందని అభిప్రాయపడింది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించింది.

# రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన ఎగ్జిబిషన్ ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తోపాటుగా, సీఎం జగన్ ప్రారంభిస్తారు. ఎంపిక చేసిన 14 కీలక రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణ కార్యక్రమం ఉంటుంది. ఇందుకు సంబంధించి సెక్టరల్ సెషన్స్ కూడా జరగనున్నాయి. ఈ సందర్భంగా పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం జగన్ వారితో బ్యాక్ టూ బ్యాక్ మీటింగ్ లో పాల్గొంటారు." అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. పెట్టుబడుల ద్వారా అధిక ఉద్యోగాల కల్పనే లక్ష్యంసీఎం జగన్ అంటే క్రెడిబిలిటీ. వారి నాయకత్వం పెట్టుబడిదారులకు సహకరిస్తుంది అనే నమ్మకాన్ని రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలకి కల్పించామన్నారు రేపు కూడా అదే నమ్మకాన్ని గ్లోబల్ పారిశ్రామిక వేత్తలకు కల్పించనున్నామని తెలిపారు. రాష్ట్ర ఎకానమిని అభివృద్ధి చేయడం, అంతేకాకుండా యువతకు ఉపాధి కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వివరించారు. 46 దేశాల ప్రముఖులు వచ్చేస్తున్నారు. 8 నుంచి 10 మంది అంబాసిడర్స్ కూడా వస్తున్నారని.. వారికి రేపు సాయంత్రం 7 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందరికీ విందు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. డెలిగేట్స్ కు ఆంధ్రా రుచులను పరిచయం చేయబోతున్నామని వెల్లడించారు.పెట్టుబడిదారులకు అన్ని రకాల సహరించడానికి సిద్ధంపెట్టుబడులు పెట్టేవారికి? ల్యాండ్స్, అన్ని అనుమతులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. చేసుకున్న ఎంవోయూలను వారు ఆరు నెలల్లో గ్రౌండ్ చేస్తే అదనంగా సాయం చేయమని సీఎం సూచించారని వెల్లడించారు. అదేవిధంగా, ఇన్వెస్ట్ మెంట్లను బేస్ చేసుకొని కొన్ని ఇన్సెంటివ్ లను క్రియేట్ చేశామన్నారు. ఈ సదస్సు వేదికగా మొత్తం రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిండమే సీఎం టార్గెట్ గా పెట్టుకున్నారని. భారీగా పెట్టుబడులు తెచ్చి, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యని తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఉండేలా కొత్త ఇన్వెస్ట్మెంట్ పాలసీని తీసుకువస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ సమస్య లేకపోతే ఇండస్ట్రియల్ పాలసీని రేపే మేం ప్రకటిస్తామని.. లేదంటే 15 రోజుల తర్వాత దాన్ని ప్రకటించడం జరుగుతుందన్నారు. పెట్టుబడుల కోసం వచ్చే ప్రతి అవకాశాన్ని మేం సమీక్షించనున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చేసుకునే ఎంవోయూలలో 80శాతం రియలైజ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని మంత్రి స్పష్టం చేశారు.గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ కోసం అత్యద్భుతంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. సీఎం విజ్ఞప్తి మేరకు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన పారిశ్రామిక వేత్తలు హాజరు కానున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఎంవోయూల మాదిరిగా కాకుండా, వాస్తవానికి దగ్గరగా పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగాలు కల్పించే విధంగా తాము చేసిన ఏర్పాట్లు గమనించిన తర్వాత పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. .సదస్సు మార్చి 4 వ తారీఖు 12 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

# ధర్నా చేస్తే రూ.20వేలు ఫైన్, హింసకు పాల్పడితే అడ్మిషన్ రద్దు..!

(మొదటిపేజీ తరువాయి)

విచారణ ప్రక్రియలను నిర్దేశించింది. ఈ కొత్త రూల్స్ ఫిబ్రవరి 3 నుంచి అమల్లోకి వచ్చాయి. గుజరాత్ అల్లర్ల విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శనపై విశ్వవిద్యాలయంలో ఇటీవల గొడవలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని జేఎన్‌యూ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయించింది. తాజా నిబంధనలు విశ్వవిద్యాలయంలోని అందరికీ వర్తిస్తాయని నోటీసుల్లో పేర్కొంది. జేఎన్‌యూ ప్రాంగణంలో జూదం ఆడటం, హాస్టల్ గదులను అనధికారికంగా ఆక్రమించడం, దుర్వినియోగం, అవమానకరమైన పదజాలం, ఫోర్జరీ వంటి 17 నేరాలకు విధించే శిక్షలను ఇందులో పొందుపరిచింది. ఫిర్యాదుల కాపీని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పంపుతామని నిబంధనలలో పేర్కొన్నారు.

# చదువుకు అంగవైకల్యం అడ్డు కాదని నిరూపించిన కత్తి వెంకటమ్మ

**శ్రీశైలం :**

శ్రీశైలం మండలం శ్రీశైలం దేవస్థాన పరిధిలోని కొత్తపేటలో నిరక్షరాస్యులు అయినటువంటి కత్తి రాజయ్య దిబ్బులమ్మకు మూడవ సంతానం ప్రథమ కుమార్తెగా జన్మించిన కత్తి వెంకటమ్మ చిన్న జన్యూ లోపంతో జన్మించింది. ఐదు మంది కుమారులు ఇద్దరు కుమార్తెల సంతానంలో అందరికంటే ఉన్నత విద్యను అభ్యసించింది. అంగవైకల్యం ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డు కాదని నిరూపించింది కత్తి వెంకటమ్మ శ్రీశైలంలో జడ్.పి.హెచ్ స్కూల్లో ఒకటి నుండి 10వ తరగతి వరకు తన ప్రాథమిక విద్యను పూర్తి చేసి సున్నిపెంటలోని జూనియర్ కాలేజీలో హెచ్ఈసి డిగ్రీ కాలేజీలో బిఎ పూర్తి చేసింది.తర్వాత నంద్యాలలో బీఈడీ కూడా పూర్తిచేసి 2013-15వ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీశైల ప్రాంగణంలో ఎంఏ చరిత్ర పురావస్తు శాస్త్రం పూర్తిచేసింది అలాగే 2016వ సంవత్సరంలో ఇదే విశ్వవిద్యాలయం నందు పీహెచ్ డి చేరి యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ అందించే ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఫెలోషిప్ కు ఎంపిక అయి విశ్రాంతి ఆచార్యులు రామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి పర్యవేక్షణలో కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాలు అను సిద్ధాంత గ్రంధాన్ని కత్తి వెంకటమ్మ సమర్పించింది దీనికిగాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తంగేడ కిషన్ రావు గారి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంది. యూనివర్సిటీ ఉపాధ్యక్షులుగారు రిజిస్టర్ గారు పీఠాధిపతి గారు మాట్లాడుతూ అన్ని బాగున్న పిల్లలు డబ్బులు ఉన్న పిల్లలు సరిగ్గా చదువుకోలేని ఈ రోజుల్లో ఎక్కువసేపు కూర్చోలేదు ఎక్కువసేపు నిలబడలేని కత్తి వెంకటమ్మ చదువుకి అంగవైకల్యం అడ్డు కాదని నిరూపించిన కత్తి వెంకటమ్మను అభినందించారు. అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీశైల ప్రాంగణం ఇన్చార్జి పీఠాధిపతి గారు అయిన డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు గారు బోధన సిబ్బంది బోధ నేతర సిబ్బంది విద్యార్థులు ప్రాంగణానికి మంచి పేరు తీసుకు వచ్చి డాక్టరేట్ అందుకున్న శ్రీశైలం మండలంలోని మొదటి మహిళ అయిన వెంకటమ్మకు అభినందనలు తెలియజేశారు. అలాగే శ్రీశైల ప్రాంగణం ఇంచార్జ్ పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంలో చదివిన వారు ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు.



# నాగాలాండ్ లో మొదటిసారిగా....

**కోహిమా :**

నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓ మహిళ అభ్యర్థి గెలిచి సరికొత్త రికార్డు నెలకొల్పారు. ఎన్‌డీపీపీ అభ్యర్థి హెకానీ జఖాలు విజయం సాధించారు. గత 60 ఏళ్లలో నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా అభ్యర్థి గెలవడం తొలిసారి కావడం విశేషం. దిమాపూర్ -3 నియోజకవర్గం నుంచి హెకానీ జఖాలు 1536 ఓట్లతో గెలుపొందారు. నాగాలాండ్ అసెంబ్లీలో ఆరు దశాబ్దాల తరువాత ఓ మహిళ ఎమ్మెల్యే అడుగుపెట్టబోతున్నారు. మరోవైపు మేఘాలయా అసెంబ్లీ స్పీకర్ మెట్బా లింగ్డో కూడా ఘనవిజయం సాధించారు. యూడీపీ అభ్యర్థిగా బరి లోకి దిగిన మెట్బా లింగ్డో 155 ఓట్లతో గెలుపొందారు.ఇదిలా ఉంటే ఈనాశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. నాగాలాండ్‌లో బీజేపీ, ఎన్డీపీపీ కూటమికి స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తోంది. ఈ కూటమి విజయం దిశగా దూసుకుపోతోంది. ఇప్పటి వరకు అందిన వివరాల ప్రకారం ఈ కూటమి 25 స్థానాల్లో విజయం సాధించగా.. మరో 15 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఎన్‌పీఎఫ్ 2 చోట్ల గెలిచి మరో 2 స్థానాల్లో ముందంజలో ఉంది. కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది.

ప్రజా తపన
prajathapana.com

# ఇక వారాహి నుంచే జనసేనాని అడుగులు

**విజయవాడ :**



జనసేన పార్టీ పదో ఆవిర్భావ సభను మచిలీపట్నంలో నిర్వహించాలని నిర్ణయించారు. జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని ప్రకటించారు. 34ఎకరాల్లో ప్రత్యేకంగా సభ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని నాదెండ్ల మనోహర్ తెలిపారు. భద్రత పరంగా తగిన విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. పార్టీ ఆవిర్భావ వేదికకు పొట్టి శ్రీరాములు వేదికగా నామకరణం చేశామని తెలిపారు. త్వరలోనే ఈ సభకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా, ప్రజల పక్షాన నిలిచేలా జనసేన కార్యక్రమాలు నిర్వహించిందని మనోహర్ వ్యాఖ్యానించారు. పవన్‌ను వ్యక్తిగతంగా అవహేళన చేసినా ప్రజల కోసం నిలబడ్డారని ఆయన గుర్తుచేశారు. జనసేన నాయకులు, వీర మహిళలు తమ అధినేతకు అండగా నిలిచారని.. ఏ పిలుపు ఇచ్చినా స్పందించారని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మార్పు కోసం, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజల్ని కంకణబద్ధుల్ని చేసే వేదిక ఈ ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. సభా వేదికపై రైతుల కోసం ఓ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారి పేరిట సభా వేదికను ఏర్పాటు చేస్తామని, జాతి గర్వించే మహానుభావుడు పింగళి వెంకయ్య గారు, స్వతంత్ర సమర సాయుధ పోరాట యోధుడు శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ల త్యాగాలను స్మరించుకునే విధంగా సభ ప్రాంగణం ఉంటుందని తెలిపారు. మార్చి 14వ తేదీన శ్రీ పవన్ కళ్యాణ్ గారు మంగళగిరి పార్టీ కార్యాలయం నుంచి వారాహిలో బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకుంటారని ఈ సందర్భంగా నాదెండ్ల ప్రకటించారు. రాబోయే పది రోజుల్లో సభ కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వైసీపీకి వ్యతిరేకంగా పాల్గొనాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపే విధంగా జనసేన ప్రణాళిక ఉంటుందన్నారు. ప్రజల కోసం, రాష్ట్ర శ్రేయస్సు కోసం పాటుపడుతున్న పవన్ ను ఆదరించండి అంటూ పిలుపునిచ్చారు. వైసిపి విముక్త ప్రభుత్వాన్ని తీసుకు రావాలన్నారు.

# లాభాల్లో పడిన జెన్ కో...

**విజయవాడ :**

లాభనష్టాలపై జెన్‌కో అంచనాలను సిద్ధం చేసింది. ఈ ఏడాది కన్నా వచ్చే ఏడాది రూ.కోటి అదనంగా లాభం వస్తుందని అంచనాకు అధికారులు వచ్చారు. ఆదాయం, వ్యయం లాభ నష్టాలతో కూడిన నివేదికను కూడా జెన్‌కో అధికారులు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ నివేదిక ఆధారంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 21.28 కోట్లు ఆదాయం సమకూరుతుందని అంచనాకు వచ్చారు.

వచ్చే ఏడాది రూ.13,677.68 కోట్లు ఆదాయంగా సమకూరుతుందని చెబుతున్నారు. ఇందులో విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.13,624.89 కోట్లు, ఇతర మార్గాల ద్వారా రూ.52.79 కోట్లు సమకూరుతుందని అంచనా. వ్యయానికి సంబంధించి మొత్తం రూ.13,649.47 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో అంతర్రాష్ట్ర విద్యుత్ కింద రూ.67.86 కోట్లు, ఇంధన వ్యయం కింద రూ.8,247.70 కోట్లు, నిర్వహణకు రూ.1653.67 కోట్లు, తరుగు కింద రూ.663 కోట్లు, అప్పుల చెల్లింపులు, వడ్డీలకు రూ.3,027.24 కోట్లు అవసరమవుతుందని భావిస్తున్నారు.

ఈ గణాంకాల నేపథ్యంలోనే మొత్తం ఏడాదికి రూ.21.28 కోట్లు లాభంగా మిగులుతుందని అంచనా వేస్తున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. వచ్చే నెలాఖరుతో ముగుస్తున్న ఆర్థిక సంవత్సరానికి రూ.20.06 కోట్ల లాభంతో ముగియనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ ఏడాది ఆదాయం రూ.12,948.59 కోట్లుగా, వ్యయం రూ.12,921.86 కోట్లుగా గుర్తించారు. ఈ ఏడాది 23,735 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగ్గా, వచ్చే ఏడాది 29,920 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తిని అంచనా వేశారు. ఇందులో థర్మల్ విద్యుత్ ద్వారానే 25,916 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని చెబుతున్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 21,762 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగ్గా, నాలుగేళ్లలోనే అది 29,920 మిలియన్ కిలోవాట్లకు చేరుకుంటురడడం గమనార్హం. ఇందులో 27,566 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ అమ్మకానికి అరదుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఒక్కో కిలోవాట్‌పై రూ.4.94 వరకు ఆదాయం వస్తురదని కూడా అంచనా వేశారు.

# కష్టాల్లో షుగర్ ఫ్యాక్టరీలు

**ఏలూరు:**

చెరకు రైతులను ఆదుకోవాల్సిన చక్కెర కర్మాగారాల పరిస్థితి దయనీయంగా ఉండడం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా సక్రమంగా లేకపోవడం వంటి కారణాలు ఈ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. మూడొంతులకుపైగా చక్కెర కర్మాగారాలు రాష్ట్రంలో మూతబడి ఉండడంతో రైతులు కూడా చెరకు సాగువైపు పెద్దగా దృష్టి సారించడం లేదు. రాష్ట్రంలో ప్రైవేటు, సహకార రంగాల్లో మొత్తం 29 కర్మాగారాలు ఉండగా, ఇందులో కేవలం ఐదు మాత్రమే మనుగడలో ఉండడం గమనార్హం. గతంలో చెరకుపైనే ఎక్కువగా ఆధారపడే స్థాయిలో రైతులు ఉండేవారు. ఐదేళ్ల క్రితం వరకు రాష్ట్రంలో చెరకు సాగు బాగానే ఉండేది. అప్పట్లో 18 కర్మాగారాలు పనిచేయడంతో చక్కెర ఉత్పత్తి కూడా మెరుగ్గానే ఉండేది. 82 వేల హెక్టార్లలో చెరకు ఉత్పత్తి కూడా జరిగేది. 2017-18 సీజన్‌లో ఏకంగా 48 లక్షల మెట్రిక్ టన్నుల వరకు క్రషింగ్ జరిగింది. ఇప్పుడు పూర్తిగా పరిస్థితులు తారుమారయ్యాయి. కేవలం ఐదు కర్మాగారాలే పనిచేస్తుండడంతో చాలామంది రైతులు చెరకు సాగు మానేసి, ఇతర పంటలవైపు వెళ్లిపోతున్నారు. అందుకే గతేడాది 22.85 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెరనే క్రషింగ్ చేయగలిగారు. అందులో నాలుగు ప్రైవేటు రంగానికి చెందిన కర్మాగారాలే క్రషింగ్ చేశాయి. చోడవరం, తాండవ, ఏటికొప్పాక కర్మాగారాలకు రూ.26 కోట్లకుపైగా బకాయిలు ఉండిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. 2021 సీజన్ వరకు చెల్లింపులు జరిగినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ గతేడాదికి ఇంకా చెల్లింపులు జరగలేదు. దీంతో రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కనిపిస్తోంది. కర్మాగారాల పరిస్థితి బాగోలేకపోవడంతో పనిచేయని వాటిల్లో ఆరు కర్మాగారాల్లో విఆర్ఎస్ అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం సిఫార్సులు చేసింది. ఇవన్నీ సహకార రంగంలో ఉన్నవే కావడం విశేషం. దీనిపై గతంలోనే ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం అనేక దఫాలు భేటీలు నిర్వహించి, చివరకు విఆర్ఎస్ సిఫార్సుల నిర్ణయం తీసుకుంది. చిత్తూరు, వెరకటేశ్వర, కడప, కోవూరు, జంపని, అనకాపల్లి సహకార కర్మాగారాల్లో పనిచేస్తున్న వారికి విఆర్ఎస్ అమలు చేయడం వల్ల రూ.108 కోట్ల వరకు చెల్లించాల్సి వచ్చింది. ఈ చెల్లింపులపై ఉత్తర్వులు వచ్చినప్పటికీ బిల్లులు మాత్రం ఇంకా పెండింగ్‌లోనే ఉండడంతో ఉద్యోగులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతేడాది సెప్టెంబరులోనే ఉత్తర్వులు వచ్చినప్పటికీ ఇంకా నిధులు మాత్రం విడుదల కాకపోవడం గమనార్హం.

# పవర్ ఫ్రమ్ సోలార్...

**నెల్లూరు :**



అంతరిక్షంలోకి మానవుడు అడుగుపెట్టడమంటేనే ఒకప్పుడు అత్యంత అద్భుతంగా భావించేవారు. కానీ విజ్ఞాన ప్రపంచం విశ్వమంతా వ్యాపించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అసాధ్యమనుకున్నవాటిని సుసాధ్యం చేస్తూ ఎప్పటికప్పుడు ఆశ్చర్యం కలిగిస్తూనే ఉన్నాయి. అలాంటి ఓ ఆవిష్కరణే అంతరిక్ష సౌరవిద్యుత్ (స్పేస్ సోలార్ పవర్ ? ఎస్ఎస్‌పీ). నమ్మశక్యంగా లేకపోయినా ఇది నిజం. భూమి మీద వివిధ పద్ధతుల ద్వారా, అనేక వనరుల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం గురించే ఇప్పటివరకు మనకు తెలుసు. కానీ.. తాజా ఆవిష్కరణ వాటికి విభిన్న విధానం. అంతరిక్షంలో పగలు, రాత్రి, రుతువులు, మేఘాల కవచం వంటి కాలచక్రాలతో సంబంధం లేకుండా నిరంతరం అందుబాటులో ఉండే విద్యుత్‌ను భూమి మీదకు తీసుకొచ్చే పరిశోధనలు 2011లో మొదలయ్యాయి. ప్రస్తుతం ఈ పరిశోధనల్లో మరో అడుగు ముందుకుపడింది. సౌరవిద్యుత్‌ను 1800 సంవత్సరం చివరి నుంచి వాడడం మొదలుపెట్టారు. అయినప్పటికీ ప్రస్తుతం ప్రపంచంలోని విద్యుత్‌లో నాలుగు శాతం (అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి శక్తినివ్వడంతో పాటు) మాత్రమే సౌరవిద్యుత్ ఉత్పత్తి అవుతోంది. బొగ్గు, నీటి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. నీటివనరులు ఇప్పటికే చాలావరకు తగ్గిపోగా.. బొగ్గు వల్ల వాతావరణంలో కర్బన ఉద్గారాలు అధికమవుతున్నాయి. స్వచ్ఛ ఇంధనాన్ని వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్యమం ప్రపంచ దేశాల్లో మొదలైంది. దీంతో అపారంగా ఉన్న సౌరశక్తిని వాడుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను శాస్త్రవేత్తలు అన్వేషిస్తున్నారు. దీన్లో భాగమే ఈ ప్రయోగం. భవిష్యత్‌లో దీనిద్వారా భూమి మీదకు వైర్‌లెస్ విధానంలో సౌరవిద్యుత్ ప్రసారం చేయగలమని శాస్త్రవేత్తలు గట్టిగా చెబుతున్నారు. సైన్స్ ఫిక్షన్ సినిమాలకే పరిమితమనుకున్న అనేక విషయాలను నేడు శాస్త్రవేత్తలు నిజం చేస్తున్నారు. ఆ కోవలో మొదలైనదే కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కాల్టెక్) స్పేస్ సోలార్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్-ఎస్‌పీపీ). ఇదొక అంతరిక్ష పరిశోధన. ఈ పరిశోధన కోసం గత నెలలో కాలిఫోర్నియా నుంచి స్పేస్ సోలార్ పవర్ డెమాన్‌స్ట్రేటర్ (ఎస్ఎస్‌పీడీ)ను అంతరిక్షంలోకి పంపారు. ట్రాన్స్‌పోర్టర్?6 మిషన్‌లో స్పేస్ఎక్స్ రాకెట్ ద్వారా మోమెంటస్ విగోరైడ్ అంతరిక్షనౌక 50 కిలోల బరువున్న ఎస్ఎస్‌పీడీని అంతరిక్షానికి తీసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా సూర్యరశ్మిని సేకరించి, దాన్ని విద్యుత్తుగా మార్చే మాడ్యులర్ స్పేస్‌క్రాఫ్ట్ సముదాయాన్ని అంతరిక్షంలోకి పంపించారు. ఇది విద్యుత్తును చాలా దూరం వరకు వైర్‌లెస్ రూపంలో ప్రసారం చేస్తుంది. కొన్ని పరిణామాల అనంతరం చివరికి పవర్ స్టేషన్‌గా ఏర్పడుతుంది. 32 రకాల ఫోటోవోల్టాయిక్‌లు అంతరిక్ష వాతావరణంలోని సౌరకణాలను విద్యుత్‌గా మార్చేందుకు ఉన్న అవకాశాలను అంచనా వేస్తాయిమైక్రోవేవ్ పవర్ ట్రాన్స్‌మిటర్ ద్వారా వైర్‌లెస్ విధానంలో విద్యుత్‌ను ట్రాన్స్‌ఫర్ చేసే సౌకర్యం ఉంటుంది. ఈ సెటప్ అంతా అంతరిక్షంలో అమర్చగానే భూమిపై ఉన్న కాల్టెక్ బృందం తమ ప్రయోగాలను ప్రారంభించింది. కొన్ని కెమెరాలు ప్రయోగం పురోగతిని పర్యవేక్షిస్తూ, భూమికి సమాచారం పంపిస్తున్నాయి. కొద్దినెలల్లోనే ఎస్ఎస్‌పీడీ పనితీరుపై పూర్తి అంచనా వేయగలమని ఎస్ఎస్‌పీపీ బృందం భావిస్తోంది.

# కరీంనగర్ ఖిల్లా..ఎవరిది...

## ట్రయాంగిల్ ఫైట్ లో గెలుపుపై ధీమా

**కరీంనగర్ :**



కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి? ఇంకా.. ఎన్నికలకు.. 10 నెలల సమయం ఉన్నా.. రాజకీయ వేడి మొదలైంది? మంత్రి గుంగల కమలాకర్.. ఆరు నెలల నుంచే? కరీంనగర్ పై దృష్టి పెట్టారు.. ఇప్పటికీ, ఎన్నికల వ్యూహాన్ని సిద్ధం చేశారు.. ప్రతి పక్షాలైనా బిజెపి, కాంగ్రెస్ లో ? అభ్యర్థిలో స్పష్టత లేదు.. ఈ రెండు పార్టీలో పెద్ద పెద్ద నేతలు ఉన్నా.. పోటీ విషయంలో డైలామా ఉంది. దీంతో.. అధికార పార్టీ బిఆర్ఎస్ ఇక్కడ దూకుడుగా వెళ్తుంది.. గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా.. సంజయ్? పోటీ పై నోరు ప్పడం లేదు.. తాను చేసిన, అభివృద్ధితో? పక్కా 50 వేయిల మెజారిటీ వస్తుందనే ధీమాతో ఉన్నారు మంత్రి గంగుల కమలాకర్? 2023ఎన్నికలు దగ్గం పడుతున్నవేళ? కరీంనగర్ అసెంబ్లీబరికి సంబంధించి? ఇప్పుడు ఇలాంటి చర్చే జరుగుతోంది మరి. బీఆర్ఎస్‌లో టికెట్ పోటీ లేదు.. కాబట్టి వచ్చే ఎన్నికల్లో? మరోసారి కారుగుర్తుమీద మంత్రి గంగుల కమలాకరే పోటీచేస్తారనే విషయంలో ఆ క్లారిటీ ఉంది. మూడుసార్లు విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టిన గంగుల.. మరోసారి సత్తా చాటేందుకు సై అంటున్నారు. పార్టీలోనూ టిక్కెట్ పోరు లేకపోవడంతో ఆయనకు ఎదురులేదన్నట్టుగా ఉంది పరిస్థితి. ఇప్పట్నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్‌తో విభేదాలు ఉన్నా అవేమంత ప్రభావవంతమైని కాకపోవచ్చు. ఎందుకంటే, నియోజకవర్గంలోని కీలక నేతలంతా.. కమలాకర్ వెంటే ఉన్నారు. దీంతో. తన అనుచరులకు ప్రాధాన్యతనిస్తూ? ఎన్నికల సమరానికి సమాయత్తమవుతున్నారు మంత్రి. ఇక్కడ గంగులకు గట్టిపోటీ ఇచ్చే ప్రత్యర్థులెవరైనా ఉన్నారంటే అది బీజేపీ నుంచేనన్న అభిప్రాయం ఉంది. అందులోనూ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి సొంత ఇలాఖా ఇది. పైగా, ఈ నియోజకవర్గం నుంచే ఆయన పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో, సహజంగానే కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాజకీయాలపై సర్వత్రా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. 2009 నుంచి కరీంనగర్ ఎమ్మెల్యేగా గెలుస్తున్నారు గంగుల కమలాకర్. 2009లో టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించిన గంగుల? ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ? బీఆర్ఎస్ తరపున కరీంనగర్‌లో రెండుసార్లు గులాబీ జెండా ఎగరేసిన కమలాకర్, ఇప్పుడు రాష్ట్రమంత్రిగా ఉన్నారు. అయితే, గత రెండు దఫాలూ? బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్, కమలాకర్‌పై పోటీచేసి ఓడారు. 2018లో కమలాకర్‌కు బండి సంజయ్ గట్టిపోటీ ఇచ్చినా విజయం మాత్రం దక్కలేదు. అయితే, ఆ తర్వాతే రాజకీయంగా అనూహ్య పరిణామాలు సంభవించాయ్. కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఓడిన సంజయ్? ఆ వెంటనే జరిగిన జనరల్ఎలక్షన్స్‌లో మాత్రం ఎంపి అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తర్వాత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ప్రమోషన్ కొట్టేసిన సంజయ్? అధిష్టానం ఆదేశాలతో తెలంగాణలో పార్టీబలోపేతానికి కృషిచేస్తున్నారు. అయితే, సొంత నియోజకవర్గంపై ఆయన పెద్దగా ఫోకస్ పెట్టడం లేదు. కరీంనగర్ అసెంబ్లీ బరి నుంచి మరోసారి పోటీచేస్తారా? లేదా? అనే విషయంలోనూ క్లారిటీ లేదు. అలాగని ఆయన తర్వాత బీజేపీకి ఇక్కడ గట్టి లీడర్ ఉన్నాడా? అంటే అదీ లేదు. ప్రస్తుతం ఉన్న పొలిటికల్ సిట్యుయేషన్‌కు అనుగుణంగా? బండిసంజయ్ మరోస్థానాన్ని ఎంపిక చేసుకున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ అదే నిజమైతే.. సంజయ్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారనేది ఆసక్తికరం. కరీంనగర్‌లో కాంగ్రెస్ పరిస్థితి.. బీజేపీకి భిన్నంగా ఏమీ లేదు. 2018ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి మూడోస్థానానికి పరిమితమై ఘోరపరాభవం మూటగట్టుకున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్? మళ్లీ ఆ సాహసం చేయాలనుకోవట్లేదట. ఆయన పార్లమెంటుకు పోటీచేసేందుకే ఆసక్తి చూపుతున్నట్టు సమాచారం. దీంతో, హస్తం పార్టీ తరపున అభ్యర్థి ఎవరనే విషయంలో సందిగ్ధత ఏర్పడింది. కాంగ్రెస్ నుంచి ప్రధానంగా ముగ్గురునేతలు ఈ టిక్కెట్ కోసం పోటీపడుతున్నట్టు తెలుస్తోంది. మాజీ మంత్రి ఎం సత్యనారాయణరావు మనువడు రోహిత్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజన్ కుమార్ టిక్కెట్‌కోసం ప్రయత్నం చేస్తున్నారు. టికెట్ తమదే అంటూ ఎవరికివారు ప్రచారం చేసుకుంటున్నారు. అసలే కల్లోలంలో ఉన్న కాంగ్రెస్‌కు.. ఇదో తలనొప్పిగా మారుతుందా? అనే ఆందోళన వ్యక్తం చేస్తోంది క్యాడర్. ప్రత్యర్థి పార్టీల నుంచి అభ్యర్థుల విషయంలో క్లారిటీ లేకపోవడంతో.. మరింత కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు మంత్రి గంగుల కమలాకర్. బండి సంజయ్, పొన్నం ప్రభాకర్ లాంటి వాళ్లు బరిలో ఉన్నప్పుడే గెలిచాను? ఇప్పుడెంత? అనే ధీమాతో ముందుకెళ్తున్నారు. మెజార్టీ మరింత పెరుగుతుందే తప్ప.. తగ్గేదేలేదంటున్నారు. కరీంనగర్‌లో సామాజికపరమైన లెక్కలు కూడా అధికారపార్టీకి అనుకూలమనే చెబుతున్నాయ్. కరీంనగర్ అసెంబ్లీ బరిలో మూడు లక్షలకు పైగా ఓట్లుంటే? అందులో ముస్లిం మైనార్టీలు, మున్నూరు కాపుల ఓట్లు ఎక్కువ. గత ఎన్నికల్లో తలపడిన గంగుల కమలాకర్, బండి సంజయ్‌లిద్దరూ మున్నూరు కాపులే. దీంతో, కొన్నిదఫాలుగా గంగులకే ఓటేస్తున్న మున్నూరు కాపు సామాజికవర్గంలో మెజార్టీ శాతం.. బండివైపు తిరిగింది. అయితే, సహజంగానే బీజేపీని వ్యతిరేకించే ముస్లిం మైనార్టీలు.. ఎక్కువశాతం కాంగ్రెస్‌ను వదిలి బీఆర్ఎస్‌వైపు మళ్లారు. అది గంగుల కమలాకర్‌కు కలిసొచ్చింది. గంగుల వర్సెస్ బండి అన్నట్టు సాగిన పోరులో.. గౌడవర్గానికి చెందిన పొన్నం పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే, ఈసారి కూడా కరీంనగర్ ఇలాఖాలో హిందు, ముస్లిం హీట్ ఎక్కువగానే ఉంది కాబట్టి మరోసారి గంగులకు కలిసొస్తుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అలాగని ఇక్కడ మరో సామాజికవర్గం గట్టిగా లేదనీ చెప్పలేం. ఎస్సీలు 29వేలు, పద్మశాలీలు 22వేలు, ముదిరాజ్ 14వేలు, 9వేలు గీతకార్మికులు, 8వేల క్రిస్టియన్ ఓట్లు ఉన్నాయి. ఏదేమైనా, ఈ సారి కరినగరంలో త్రిముఖ పోరులా కనిపిస్తున్నా? మెయిన్ ఫైట్ మాత్రం బీజేపీ వర్సెస్ బీజేపీ అన్నట్టుగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయ్. ఒకవేళ బండి సంజయ్ బరిలో లేకుంటే.. మున్నూరు కాపు ఓట్లన్నీ గంపగుత్తగా మరోసారి కమలాకర్‌కు పడే అవకాశం ఉంది. ఎస్సీలు, ముస్లింలు, క్రిస్టియన్లు.. మెజార్టీ శాతం ఆయనవైపే మొగ్గుచూపే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే, ఈ త్రిముఖ పోరుతో? తమకంటే తమకే లాభమంటూ.. లెక్కలేసుకుంటున్నాయ్ ప్రధాన పార్టీలు. మరోసారి మైనార్టీ వర్గం ఓట్లపై గంపెడాశతో ఉన్న గంగుల నాలుగోసారి కూడా విజయం వరిస్తుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు

ప్రజా తపన
prajathapana.com
News that matters

## పందుల పోటీలు

**ఏలూరు**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లోని పాలచర్ల, రాజవరం గ్రామ శివారు లలో భారీ ఎత్తున భారీ ఎత్తున పందు ల పోటీలు నిర్వహించారు. పందెల శిబిరం పై జీలుగుమిల్లి పోలీసులు దాడులు చేశారు.ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 4 పందులను 1670 రూపాయల నగదును స్వాధీనం చేసు కున్నారు. జీలుగుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా రు.

## పెరుగుతున్న గుండె పోట్లు

**వరంగల్**

రోజు రోజుకు హార్ట్ స్ట్రోక్ లు పెరిగిపోతున్నాయి. తాజాగా వరంగల్ లో హార్ట్ స్ట్రోక్ తో పడిపోయిన యువకుడికి పోలీసులు సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు నిలిపారు. రేగొండ మండల పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో వంశీ హార్ట్ ఎటాక్ వచ్చి కిందపడిపోయాడు. అక్కడకి వచ్చిన కానిస్టేబుల్ కిరణ్ వంశీని సీపీఆర్ చేసి రక్షించాడు. తరువాత అతడిని పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

## ప్రేయసి కోసం స్నేహితుడి హత్య

**నిజామాబాద్**



నిజామాబాద్- జిల్లాలోనూ అబ్దుల్లాపూర్ మెట్ తరహా ఘటన వెలుగుచూసింది. ఐదు నెలల క్రితం జరిగిన యువకుడి హత్య ఉదంతం , ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తను ప్రేమించి పెళ్ళి చేసుకునే యువతిని ప్రేమిస్తున్నాడని స్నేహితుడిని హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. గత యేడాది సెప్టెంబర్ 20న నందిపేట్ శివారు విజయనగరం గుట్టల్లో కార్తీక్ (22)ను రాజు హత్య చేసాడు. ముందుగా కార్తీక్ కు మద్యం తాగించి రాజు, అతని తమ్ముడు కర్రలతో కొట్టి చంపారు. తాజాగా గుట్టల్లో అస్థి పంజరం చూసి పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహం కార్తీక్ దే అని ఫోరెన్సిక్ నిపుణులు తేల్చి చేప్పారు. నిందితులు పరారీలో ఉన్నారు.


## నేతల ముందస్తు అరెస్టులు

**జయశంకర్ భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం నుండి వారం రోజులపాటు 144 సెక్షన్ కొనసాగనుంది. ఈ నేపధ్యంలో పోలీసులు కాంగ్రెస్ భారాస పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్ లు చేసారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేసి వివిద పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ను హన్మకొండలోని తన నివాసంలో గృహ నిర్బంధం చేసారు.

## కుక్కల హల్‌చల్..

**జనగామ**



జనగామ పట్టణంలో కుక్కల హల్చల్ పెరిగింది. గురువారం ఉదయం ఒక్కరోజే ఏకంగా నలుగురిపై ఓ పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. టీచర్స్ కాలనీలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుక్క కాటు గురైన వారిలో ఓ ఆరేళ్ల చిన్నారి, ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఇద్దరు స్థానికులు ఉన్నారు. పిచ్చికుక్క వీధుల్లో తిరుగుతూ కనిపించిన ప్రతి ఒక్కరిపై దాడి చేస్తుండడంతో స్థానికులు కర్రలతో వెంటపడి దాన్ని చంపేశారు. ఈ సంఘటనను స్థానికులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై స్థానిక కౌన్సిలర్ వాంకుడు అనిత జనగామ మున్సిపల్ కమిషనర్ రజితకు ఫోన్లో సమాచారం అందించి పిచ్చి కుక్కలు లేకుండా చూడాలని సూచించారు. ఇలాంటి వాటిపై నిర్లక్ష్యం చేస్తే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పిచ్చికుక్కల సమాచారాన్ని ఇవ్వాలని కూడా ఆమె స్థానికులను కోరారు. ఏరియా ఆస్పత్రికి బాధితుల పరుగుకుక్క కాటుకు గురైన నలుగురు బాధితులు ఇంజక్షన్ల కోసం వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రికి పరుగులు పెట్టారు. అసలే పిచ్చికుక్కలు కావడంతో వారు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ఇంజక్షన్ లేకపోతే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్క కాటుకు గురైన వారు ఇబ్బంది పడకుండా వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రిని సంప్రదించాలని జనగామ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సుగుణాకర్ రాజు స్పష్టం చేశారు. డాక్టర్ల సూచన మేరకే ట్రీట్మెంట్ తీసుకోవాలని కూడా ఆయన సూచించారు.

# జగన్ ధైర్యం ఏంటో..

**విజయవాడ :**



దమ్ముంటే టీడీపీ, జనసేన రెండు పార్టీలు విడివిడిగా 175 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని సీఎం జగన్ తెనాలిలో సవాల్ చేశారు. టీడీపీ, జనసేన పొత్తులు పెట్టుకోవడం ఖాయమని ప్రచారం జరుగుతున్న సమయంలో జగన్ ఇలాంటి సవాల్ చేయడంతో.. వెంటనే.. వైఎస్ఆర్‌సీపీ నేతలు, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం ఈ సవాల్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. అయితే చాలా మందికి విపక్షాలు ఎలా పోటీ చేయాలనేది వారి రాజకీయ వ్యూహం ...సీఎం జగన్ ఎందుకు ఇలా సవాల్ చేశారు.. ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే నెగ్గలేమని భావించడం వల్లే ఇలాంటి కామెంట్లు చేస్తున్నారని విమర్శించడం ప్రారంభించారు. ఓ రకంగా ఇదే కోణంలో ఎక్కువగా ప్రచారం జరుగుతోంది. మొదటి సారి చంద్రబాబు, పవన్ విజయవాడలోని ఓ హోటల్‌లో కలిసినప్పుడు ఎంత మంది కలిసి వచ్చినా సరే వార్ వన్ సైడే అని.. వైఎస్ఆర్‌సీపీ నేతలు ప్రకటించారు. టీడీపీ, జనసేన అసలు విడిపోలేదని మొదటి నుంచి కలిసే ఉన్నాయన్నారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని వైసీపీ నేతలు కూడా ఓ క్లారిటీకి వచ్చారు. దీంతో రెండు పార్టీలను కలిపే విమర్శించడం ప్రారంభించారు. దీంతో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయా లేదా అన్నదాన్ని వైఎస్ఆర్‌సీపీ పట్టించుకోవడం లేదని.. తమ ఓటు బ్యాంక్ తమకు ఉంటుందన్న ధైర్యంతో ఉందని అనుకుంటూ వచ్చారు. అయితే అనూహ్యంగా ఇటీవలి కాలంలో పవన్ కల్యాణ్ ఒంటరిగా పోటీ చేయాలనే సవాల్ చేస్తూ వస్తున్నారు. టీడీపీతో కలిస్తే చంద్రబాబు సీఎం అవుతారని పవన్ సీఎం అవుతారా అ? ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబును సీఎం చేయడానికే పవన్ టీడీపీతో కలుస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. టీడీపీ, జనసేన కలిస్తే సీఎం ఎవరు అనే చర్చ కూడా పెట్టారు. కానీ ఈ చర్చలో అటు టీడీపీ కానీ.. ఇటు జనసేన కానీ జోక్యం చేసుకోలేదు. ఎందుకంటే.. రెండు పార్టీలు ఇంకా అధికారికంగా ఎలాంటి పొత్తుల చర్చలు కూడా ప్రారంభించలేదు. జనసేన పార్టీ ఇప్పటికీ బీజేపీతో పొత్తులో ఉన్నామని చెబుతోంది. అయితే జరుగుతున్న పరిణామాలు మాత్రం.. ఆ పార్టీ టీడీపీ వైపు మొగ్గు చూపుతోందని ఎక్కువ మంది నమ్ముతున్నారు. వైసీపీ నేతలూ నమ్ముతున్నారు. అందుకే ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ చేస్తున్నారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కూడా ఒంటరిగా పోటీ చేయాలని రెండు పార్టీలకు సవాల్ చేశారు. ఒంటరిగా పోటీ చేయాలా.. కలిసి పోటీ చేయాలా అన్ని ఆయా రాజకీయ పార్టీల ఇష్టం. పొత్తులనేవి రాజకీయ పార్టీల్లో సహజం. కేంద్రంలో మోదీని ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ కూటమిని ఏర్పాటు చేసుకుంది. కానీ బీజేపీ ఎప్పుడూ ఒంటరిగా రావాలని కాంగ్రెస్ పార్టీని సవాల్ చేయలేదు. కూటమిగా పోటీ చేయడం వల్ల.. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోవు. మనది మెజార్టీ ప్రజాస్వామ్యం. మొత్తం వంద ఓట్లు ఉంటే.. యాభై ఒక్క ఓట్లు తెచ్చుకున్న వారికే గెలుపు రాదు. ఐదుగురు పోటీలో ఉండి.. ముగ్గురికి ఇరవై, ఒకరికి 19, మరొకరికి21 వస్తే .. 21 వచ్చిన వారిదే విజయం. మిగతా 79శాతం మందివ్యతిరేకంగా ఉన్నారు కదా అనే లాజిక్ మన ప్రజాస్వామ్యంలో ఇన్ వ్యాలీడ్. అందుకే పొత్తులు పెట్టుకుంటాయి. ఓట్లు చీలిపోవడం ద్వారా గెలుస్తామని సీఎం అనుకోవడం వల్లనే ఇలా సవాల్ చేస్తున్నారన్న అభిప్రాయం అంతకంతకూ బలపడుతోంది. సీఎం జగన్ ఉద్దేశం ఏదైనప్పటికీ.. టీడీపీ, జనసేన పార్టీ కలిస్తే గెలుపు కష్టమని నివేదికలు రావడం ద్వారానే జగన్ ఇలా సవాళ్లు చేస్తున్నారన్న అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వెళ్తోంది. వైఎస్ఆర్‌సీపీపై వ్యతిరేక ప్రచారం జరుగుతోంది. ఈ డ్యామేజ్ కంట్రోల్ చేయాలంటే.. రెండు పార్టీలు కలిసి పోటీ చేయడంపై ఎక్కువ కామెంట్స్ చేయకపోవడమే మంచిదన్న అభిప్రాయం రాజకీయ నిపుణుల్లో వినిపిస్తోంది.

# 11 ఏళ్ల పాటు చీకటి గదిలో భార్య

**అనంతపురం :**

కరోనా భయంతో నెలల తరబడి తమను తాము బంధించుకున్న వారి గురించి విన్నాం. కానీ భార్యపై అనుమానంతో ఆమెను పదకొండేళ్ల పాటు ఒకే చీకటి గదికి పరిమితం చేసిన వ్యక్తి గురించి తెలుసా ?. ఎక్కడో లేదు.. మన మధ్యనే ఉన్నాడు. విజయనగరంలో లాయర్‌గా పని చేస్తున్న గోదావరి మధుసూదన్ తన భార్యను పదకొండేళ్ల నుంచి బయట ప్రపంచానికి చూపించలేదు. బయటకు అంటే ఇంట్లోనే చీకటి గదిలో ఉంచే సేవాడు. ఇక మిగతా ఇంట్లోకి కూడా రానిచ్చేవాడు కాదు. అలా పదకొండేళ్ల పాటు ఆమె ఆ చీకటి గదిలో బందీగా ఉంది. చివరికి ఆమె తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి. కూతుర్ని కాపాడుకున్నారు. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన సాయి సుప్రియ కు విజయనగరం పట్టణం కంటోన్మెంట్ బాలాజీ మార్కెట్ సమీపంలో ఉంటున్న గోదావరి మధుసూదన్ తో 2008లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం కూడా ఉన్నారు. న్యాయవాది మధుసూదన్ తన తల్లి గోదావరి ఉమామహేశ్వరి తో పాటు తన తమ్ముడు మాటలు విని కట్టుకున్న భార్యను బయట ప్రపంచానికి దూరం చేస్తూ చీకటి గదిలో బంధించాడు. ఎప్పుడూ బయటకు తీసుకు వచ్చేవాడు కాదు. పిల్లల్ని కూడా వెళ్లనివ్వడు. తన తల్లితోనే పిల్లల ఆలనా పాలనా చూపించేవాడు. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు పదకొండేళ్లు గడిచిపోయాయి. చాలా సార్లు మధుసూదన్ బంధువు.. సాయి సుప్రియ తల్లిదండ్రులు.. ఆరా తీసినా ఏదో ఒకటి చెప్పేవాడు. ఎవరైనా గట్టిగా అడిగితే .. తాను లాయర్ నని చెప్పి బెదిరించేవాడు. తమ కుమార్తె బతికి ఉందో లేదో కూడా తెలియని పరిస్థితుల్లో సాయి సుప్రియ తల్లిదండ్రులు చివరికి న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో తమ కుమార్తె ఏమైందో తెలియక వారు 11 సంవత్సరాల పాటు నరకయాతన అనుభవించారు. సహనం కోల్పోయిన బాధితురాకి తల్లిదండ్రులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఒకటవ పట్టణ పోలీసులు ఫిబ్రవరి 28వ తేదీన గోదావరి మధుసూదన్ ఇంటికి వెళ్లారు." మా ఇంటిని తనిఖీ చేసే అధికారం మీకు లేదు, తనిఖీ చేసేందుకు కోర్టు ఆదేశాలు ఏమైనా ఉన్నాయా" అని పోలీసులను ఆయన ఎదురు ప్రశ్నించాడు. దీంతో పోలీసులు, బాధితురాలి తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి సెర్చ్ వారెంట్ తీసుకువచ్చారు. సెర్చ్ వారెంట్తో పోలీసులు.. న్యాయవాది మధుసూదన్ ఇంటిని తనిఖీ చేశారు. సాయి ప్రియ బక్క చిక్కిన శరీరంతో చీకటి గదిలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ ఓ మూలన కనిపించింది. దీంతో పోలీసులు ఆమెను బయటకు తీసుకువచ్చి న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితులపై చర్యలు తీసుకుంటామని ఒకటవ పట్టణ సీఐ వెంకటరావు తెలిపారు. పైకి సాధారణంగా కనిపించే లాయర్ మధుసూదనరావు.. ఇంత మూర్ఖుడా అని చుట్టుపక్కల వారు చర్చించుకుంటున్నారు. భార్యతో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి కానీ ఇలా జైలు శిక్ష వేసినట్లుగా ఇంట్లో బంధించి... సరిగ్గా తిండి పెట్టకుండా చిక్కిశల్యం అయ్యేలా చేయడం అంటే.. వారు అసలు మనుషులు కాదన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీ, జనసేనకు అంత లేదు

**నెల్లూరు** :



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సవాళ్ల పర్వం కొనసాగుతోంది.. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటీ చేసే దమ్ము, ధైర్యం ఉందా అంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు సీఎం వైఎస్ జగన్ బహిరంగ సవాల్ విసిరితే.. ఆ సవాళ్ల పర్వం కొనసాగుతూనే ఉంది.. తాజాగా, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.. నారా లోకేష్, పవన్ కల్యాణ్ కి సవాల్ విసిరారు.. 2024 ఎన్నికల్లో 175 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పే ధైర్యం ఉందా.. అంటూ లోకేష్, పవన్‌ను చాలెంజ్ చేశారు.. ఈ విషయాన్ని పాదయాత్రలో లోకేష్ ప్రకటించచగలరా..? అని నిలదీశారు.. ఇక, పవన్ కళ్యాణ్ కనీసం మ్యాజిక్ ఫిగర్ స్థానాల్లో అయినా పోటీ చేస్తారా..? అని ఎద్దేవా చేశారు.. సింగిల్ గా పోటీ చేసే సత్తా లేని వీళ్లా? జగన్ గురించి మాట్లాడేది..? అంటూ మండిపడ్డారు అనిల్ కుమార్..ఇక, మాకు పొత్తులు అవసరం లేదు.. అప్పుడు, ఇప్పుడు.. మేం సింగిల్ గానే పోటీ చేస్తాం అని ప్రకటించారు అనిల్ కుమార్ యాదవ్.. కానీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలకు ఆ సత్తా ఉందా? అని ప్రశ్నించారు. మరోవైపు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ప్రశంసలు గుప్పించారు.. ఉద్యోగాల్లో మా హయాంలో వచ్చిన అవకాశాలు గతం కంటే ఎక్కువ అని ప్రకటించిన ఆయన.. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు మొత్తం మా వైపే ఉన్నారు.. వైసీపీ అభ్యర్థులు ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.. ప్రజాప్రతినిధులను ధైర్యంగా ప్రజల్లోకి పంపే ఒకే ఒక్క సీఎం వైఎస్ జగన్ అని పేర్కొన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ అనిల్ కుమార్ యాదవ్.

## దద్దరిల్లిన ధర్నా చౌక్



**కరీంనగర్**

బిజెపికి హటావో దేశ్ కి బచావో నినాదాలతో కరీంనగర్ ధర్నా చౌక్ గురువారం దద్దరిల్లింది. గ్యాస్ ధరల పెంపు పై మహిళలు ఉద్యమించారు. మంత్రి గంగుల కమలాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరకు నిరసనగా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో ధర్నా కార్యక్రమం జరిగింది. మోడీ గారు బతకనీయండి అంటూ మహిళల నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక మేయర్, జడ్పీ చైర్మన్ తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు

## పేదల నడ్డి విరిచిన మోడీ ప్రభుత్వం

**మేడ్చల్**

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల నడ్డి విరిచే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది, వంటగ్యాస్ పై 50 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ పై 359 ధరలను పెంచి తన స్నేహితుడైన ఆదాని నష్టాలను పూడ్చే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారు. రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు మరల కట్టెల పొయ్యి పై వన్డే పరిస్థితిని తీసుకోవచ్చారని మండిపడ్డారు ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ పెంచిన వంటగదారులను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## ఖైరతాబాద్ లో మహాధర్నా

**హైదరాబాద్**

పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం ముందు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. . ఈ కార్యక్రమానికి హోంమంత్రి మహమ్మద్ అలీ , బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.నిరసకారులు గ్యాస్ సిలిండర్ , కట్టెల మోపులతో వినూత్న నిరసన చేపట్టారు. గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు.
ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ 2014 లో 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను 1200 వందలకు పెంచి ప్రజలపై పెనుభారం మోపుతున్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు పెంచిన గ్యాస్ ధరలను గిఫ్ట్ గా ఇచ్చింది. వచ్చే ఎన్నికల్లో మహిళలు మోదీ కి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఆందోళనలు చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేసారు.

## సామాన్యులపై భారం మోపుతున్న కేంద్రం

**విశాఖపట్నం**

కేంద్రప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని సీపీఐ విశాఖ జిల్లా సమితి ఖండించింది. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గురజా డ అప్పారావు విగ్రహం ఎదుట గ్యాస్ సిలిండర్లకు ఉరి వేసుకొని వినూత్న మైన నిరసన చేపట్టింది. గ్యాస్ ధరల పెంపును వెంటనే తగ్గించాలని డిమాం డ్ చేశారు.అలా చేయకపోతే ఉద్యమా న్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దేశంలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ సామాన్యులపై భారం మోపుతున్నా రని ఆరోపించారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**హైదరాబాద్**

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. తరువాత కట్టెల పొయ్యి పై వంట చేసి నిరసన తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీ కి అధికారంలో ఉండే అర్హత లేదు. ధరలు తగ్గించే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం. బీజేపీ నేతలను అడ్డుకోవాలి. 8 సంవత్సరాల లో 745 రూపాయలు గ్యాస్ ధర పెంచిన మోడీ ప్రభుత్వమని అన్నారు. సబ్సిడీని భారీగా తగ్గించడం వలనే గ్యాస్ ధరల పెరిగింది. 2019 లో సబ్సిడీ కోసం 22,726 కోట్ల రూపాయలను కేటాయించగా... ఈ సంవత్సరం 180 కోట్లకు తగ్గించడం దుర్మార్గం. పెరిగిన గ్యాస్ ధరలతో నిత్యావసర వస్తువుల పై తీవ్ర ప్రభావం పడుతుంది. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో ధర్నాలు, నిరసనలు కొనసాగుతాయని అన్నారు.

# ములుగు జిల్లాల్లో అగ్ని పరీక్షలు

**వరంగల్**

మార్స్ మీదకు కూడా రాకెట్లు వదులుతున్నాం. కృత్రిమ మేధస్సును సృష్టిస్తున్నామని ఒక పక్క సంబర పడుతుంటే.. మరోపక్క.. ఊళ్లలో ఇంకా అవే మూఢనమ్మకాలు. లేని పోని అగ్నిపరీక్షలు. ఒక యువకుడిపై వివాహేతర సంబంధం ఆరోపణలతో ఎవరూ ఊహించిన పరీక్ష పెట్టారు. వివాహేత సంబంధం అనుమానంతో ఓ వ్యక్తికి 'అగ్ని' పరీక్ష పెట్టిన ఆటవిక ఘటన మలుగు జిల్లాలో చోటు చేసుకుంది. ములుగు జిల్లాలోని జంగాలపల్లిలో ఊరి కుల పెద్దలు.. ఇలాంటి ఆటవిక తీర్పునిచ్చారు. ఏ తప్పు చేయకపోతే ఎర్రగా కాలిన గడ్డపారను చేతితో పట్టుకోవాలంటూ కుల పెద్దలు సదరు వ్యక్తిని ఆదేంచారు. కుల పెద్దల ఆదేశాలకు కట్టుబడి కాలిన గడ్డపారను చేతితో పట్టుకన్నా.. అతడికి వేధింపులు తప్పలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. జంగాలపల్లి గ్రామానికి చెందిన బాధితుడిపై వివాహేతర సంబంధం నిరూపణ కోసం ఓ వ్యక్తి అగ్నిపరీక్ష ఎదుర్కున్నాడు. నిప్పుల కొలిమిలో గడ్డపారను పట్టించడంతో.. ఇరు వర్గాల నుంచి 11 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. ప్రస్తుతానికి చూస్తే.. ఈ డిపాజిట్ తిరిగి ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు బాధితుడు. జంగాలపల్లికి చెందిన గంగాధర్. తన సమీప బంధువుతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో కులపెద్దలు ఇచ్చిన తీర్పు సంచలనం రేకెత్తించింది. ఈ మేరకు చెరువులో స్నానం చేసి.. తడిబట్టల మీద కొలిమిలో ఎర్రగా రగిపోతున్న గడ్డపారను బయటకు తీశాడీ యువకుడు. ఈ ఘటనలో తనకు చేతులు కూడా కాలాలేదని సాక్ష్యం చూపిస్తున్నాడు గంగాధర్. కుల పెద్దలు పెట్టిన శీల పరీక్షను ఎదుర్కొన్నప్పటికి .. తనతో డిపాజిట్ చేయించిన రూ.11లక్షలు తిరిగి ఇవ్వడం లేదని ఆరోపించాడు గంగాధర్.

# ప్రతిపక్షాలకు లేఖలు రాసిన వైఎస్ షర్మిల

## రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకై ఉమ్మడి పోరాటం చేద్దామని పిలుపు

**హైదరాబాద్**

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల విపక్షాల నేతలకు లేఖలు రాసారు. అఖిలపక్షంగా ఢిల్లి వెళ్లి రాష్ట్రపతిని కలుద్దాం. రాష్ట్రంలో అప్రకటిత, అత్యయిక పరిస్థితులు వున్నాయి. ప్రశ్నించే ప్రతిపక్షాలపై కేసులు, అరెస్టులు, రాళ్ల దాడులు జరుగుతున్నాయని ఆమె లేఖలో పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి, టీజేఎస్ అధినేత కోదండరాం, టీటీడీపీ ఛీఫ్ కాసాని జ్ఞానేశ్వర్, బీఎస్పీ నేతల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంఐఎం ఎపి అసదుద్దిన్ ఓవైసి, సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ కార్యదర్శి కూనంనేని సాంభశివరావు తదితరులకు ఆమె లేఖలు రాసారు. ఈ లేఖ ద్వారా, పోరాడి సాధించుకున్న తెలంగాణ ఎదుర్కొంటున్న ఒక ముఖ్యమైన సమస్యను మీతో చర్చించాల నుకుంటున్నాను. -అధికారపక్ష దాష్టీకాలకు ముగింపు చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకు విపక్షాలు ఒక్కటై ముందుకు అడుగు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకే ఈ ప్రత్యేక ఆహ్వానాన్ని విపక్ష నేతలకు వినమ్రంగా విన్నవించుకుంటున్నా. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజల కోసం కేసీఆర్ సర్కారు నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె అన్నారు.

తెలంగాణలోని కేసీఆర్ సర్కారు పాలనలోని వైఫల్యాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అంతకంతకూ దిగజార్చుతోంది. చరిత్రలో ఎప్పుడూ లేని రీతిలో అవినీతికి పాల్పడిన వైనం ఇప్పుడు మనం చూస్తున్నాం. ప్రాజెక్టుల పేరుతో, రీడిజైనింగ్ పేరుతో వేలాది కోట్ల రూపాయలను దోచేస్తున్న కల్వకుంట్ల కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఐక్యంగా గళమెత్తాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ప్రతిపక్షాలపై కేసులు మోపుతున్నారు. రాక్షసత్వంతో పోలీసుల్ని పురిగొల్పి, వారిపై ఒత్తిడి తెచ్చి మరీ థర్డ్ డిగ్రీలు ప్రయోగిస్తూ ఆసుపత్రిపాలు చేస్తున్నారని అన్నారు.

తెలంగాణలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడున్న ప్రత్యేక పరిస్థితుల్లో మనమంతా ఏకమై, ఒక గళంగా మారాలి.-మన పోరు కేక నియంత కేసీఆర్ పాలనకు చరమగీతంలా మారాలని ఆమె లేఖలో పేర్కొన్నారు.

# పవన్ తో కలిసి 175 స్థానాలకు పోటీ

**కర్నూలు :**

టీడీపీ 175 స్థానాలలో పోటీ చేస్తామని చెప్పడం లేదు.. కానీ, బీజేపీ, జనసేన పార్టీతో కలిసి 175 స్థానాలలో పోటీ చేస్తుందని ప్రకటించారు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి.. కర్నూలులో మీడియాతో మాట్లాడిన ఆయన.. రానున్న రోజుల్లో సంచలనాత్మక నిర్ణయాలు బీజేపీ తీసుకోబోతుందని పేర్కొన్నారు.. రాయలసీమకు సంబంధించిన చంద్రబాబు, వైఎస్ జగన్.. రాయలసీమను మోసం చేశారని విమర్శించారు.. మేం అధికారంలోకి వస్తే రాయలసీమ డిక్లరేషన్ ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.. అయితే, ఏపీలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయని ఆరోపించారు.. టీడీపీ తమ నాయకులను పోటీలో పెట్టడానికి వెనాకాడుతుందన్న ఆయన.. టీడీపీ.. వైసీపీని ఎదురుకొనే స్థాయి లో లేదు.. వైసీపీకి పోటీగా నిలిచే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. ఇక, వైసీపీ పట్టభద్రులను ప్రలోభాలకు గురిచేస్తుందని ఆరోపించారు విష్ణువర్ధన్‌రెడ్డి.. వైసీపీ నాయకులు అభివృద్ధిపై మాట్లాడడంలేదు.. చివరకు వార్తలు రాసిన జర్నలిస్టులపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారు.. హైకోర్టు చెప్పినా జర్నలిస్టులపై కేసులు నమోదు చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. సీఐపై ఇప్పటివరకు ఎందుకు విచారణ చేయలేదని నిలదీశారు.. ఏపీ హోమ్ మంత్రి ఈ ఘటన పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. అధికారులు వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తే ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు వస్తాయని వైసీపీ నేతలు ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు.. ఎన్నికల కమిషన్ ఎందుకు ఈ ఘటన సుమోటో గా తీసుకోరు అని ప్రశ్నించారు.. ప్రజలు కట్టే పన్నులను జీతాలుగా తీసుకొని వైసీపీకి తొత్తులుగా పనిచేస్తున్నారు అంటూ అధికారులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి.

# హైదరాబాద్ లో గంజాయి బ్యాచ్ ఆరాచకం

**హైదరాబాద్ :**

తెలంగాణలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. గంజాయ్ బ్యాచ్ ఓ బాలుడి (17) ని చిత్రహింసలకు గురిచేసింది. ఈ దారుణ ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలో వెలుగులోకి వచ్చింది. కొందరు గంజాయి మత్తులో మైనర్ బాలుడిపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి బ్యాచ్ కు డబ్బులు ఇవ్వనందుకు ఈ విధంగా యువకుడిని తీసుకెళ్లి చితకబాదనట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకివచ్చింది. డబ్బులు అడిగితే ఇవ్వలేదని.. కిరాణా దుకాణంలో కూర్చున్న యువకుడిని గంజాయ్ బ్యాచ్ బలవంతంగా సమీపంలోని గుట్టల వద్దకు తీసుకెళ్లారు. అనంతరం గంజాయికి డబ్బులు ఇవ్వాలంటూ బాలుడి బట్టలు విప్పి బెల్ట్, కర్రలతో తీవ్రంగా కొడుతూ చిత్రహింసలు పెట్టారు. ఈ క్రమంలో అర్ధరాత్రి గంజాయి గ్యాంగ్ నుంచి ఎలాగో తప్పించుకొని బాలుడు తన ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాడు. ఒంటిపై గాయాలను చూసిన బాలుడి కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై బాలుడి తల్లిదండ్రులు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహమ్మద్ సైఫ్, అబ్బూ, సమీర్‌తోపాటు మరో ఐదుగురిపై బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఇద్దరిని హత్య చేశాం.. నిన్ను కూడా చంపేస్తా.. ఎక్కడైనా చెప్పుకో అంటూ గంజాయ్ గ్యాంగ్ బాలుడిని బెదిరించినట్లు పేర్కొంటున్నారు.

# కుక్కలకు కుటుంబ నియంత్రణ

**మహబూబ్ నగర్ :**



హైదరాబాద్ లో కుక్కల దాడిలో బాలుడి మృతి ఘటనతో ప్రభుత్వం అలర్ట్ అయింది. తాజాగా కామారెడ్డి జిల్లాలో ఓ వృద్ధురాలిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఆ వృద్ధురాలు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటోంది. ప్రస్తుతం వీధుల్లో కుక్కలను చూస్తేనే జనాలు వణికిపోతున్నారు. వీటి బెడద మరింత ఎక్కువైంది. హైదరాబాద్ బాలుడు చనిపోయిన ఘటన తర్వాత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై ఫోకస్ చేస్తోంది. ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్ పరిధిలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు చేయాలించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే కార్పోరేషన్ బడ్జెట్ లో ప్రతీ ఏటా ప్రత్యేకంగా రూ. 25 లక్షల నిధులను శునకాలను అదుపు చేసేందుకు నిధులు కేటాయిస్తారు. అయితే నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో మాత్రం శునకాల నియంత్రణకు చర్యలు అంతంతమాత్రమే అన్న విమర్శలు వస్తున్నాయి. కార్పోరేషన్ పరిధిలో 30 రోజుల్లో 300 మంది వరకు కుక్క కాటుకు గురైనవారున్నారు. పలు కాలనీల్లో గుంపులుగా ఉన్న శునకాలు వెంటపడి మరీ జనాలను కరుస్తున్నాయి. రాత్రుల్లోనైతే పరిస్థితి మరీ దారుణంగా మారింది. నడచుకుంటూ వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి. బైక్ ల పై వెళ్తున్న వారిని సైతం వెంటాడుతున్నాయి కుక్కలు. పలుమార్లు నగర వాసులు కార్పోరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన స్పందన ఉండటం లేదని అంటున్నారు. మరోవైపు శునకాల నియంత్రణకు బడ్జెట్ లో ప్రత్యేకంగా కేటాయించిన నిధులను సైతం పక్కదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్పోరేషన్ పరిధిలో మొత్తం 60 డివిజన్లు ఉంటాయ్. ప్రతి డివిజన్ లో కుక్కల సంఖ్య రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఈ గ్రామ సింహాలను నియంత్రిస్తున్నామంటూ ఓవైపు అధికారులు నిధుల లెక్కలు చూపిస్తున్నా ఫలితం మాత్రం కనిపించటం లేదని ప్రతిపక్ష కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ 25 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేశామని చెబుతున్నా, అధికారులు చెబుతున్న లెక్కలకు పొంతనలేకుండా ఉంది. తాజాగా జరిగిన కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో కుక్కల కు.ని ఆపరేషన్లకు రూ. 25 లక్షలు బడ్జెట్ లో కేటాయించారు. ఈ బాధ్యతను హైదరాబాద్ కు చెందిన ఓ ఏజెన్సీకి అప్పగించారు. హైదరాబాద్ ఘటనతో తాజాగా ప్రభుత్వం కుక్కలకు కు.ని ఆపరేషన్లు చేయాలంటూ ఆదేశించటంతో కార్పొరేషన్ అధికారులు రంగంలోకి దిగారు. గతేడాది 1000 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామని అధికారులు చెబుతున్నారు. ఆరు నెలలుగా ఈ ప్రక్రియ నిలిచిపోయింది. బడ్జెట్ కేటాయిస్తున్నా.. నియంత్రణ చేయడం లేదని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉభయ జిల్లాలో కుక్కల బెడద తీవ్రమై పెను సమస్యగా మారింది. శునకాల సంతతి నానాటికి పెరుగుతోంది. వీధి కుక్కల నియంత్రణకు శస్త్ర చికిత్సలు తప్ప మారో మార్గం లేదు. ఈ ప్రక్రియ వ్యయ ప్రయాసాలతో కూడుకున్నది. బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నా.. అవి మరో వైపు మళ్లిస్తుండటంతో ఈ ప్రక్రియకు అంతారాయం కలుగుతోందంటున్నారు అధికారులు. కొన్నిచోట్ల నిధులు ఉన్నా అవి పక్కదారి పడుతున్నాయని నగర వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పట వరకు ఎన్ని కుక్కలకు ఆపరేషన్లు చేశారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పేందుకు నగర పాలక సంస్థ అధికారులు నిరాకరిస్తున్నారు. కుక్కల నియంత్రణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తున్నప్పటికీ వాటి సంఖ్య ఎందుకు తగ్గటం లేదనే దానిపై అనేక విమర్శలు వస్తున్నాయి. నామ మంత్రంగా పనికానిచ్చేస్తూ ఆ నిధులను దోచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల ఘటనలతో వీధుల్లో నడవాలంటే మహిళలు, చిన్నపిల్లలు భయపడిపోతున్నారు. స్కూల్స్ కి వెళ్లే సమయం, తిరిగివచ్చే సమయంలో తమ పిల్లలు ఎలా వస్తున్నారోనని పేరెంట్స్ లో టెన్షన్ పెరిగిపోయింది. ఇకనైనా యుద్ధ ప్రాతిపాదికన కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు నగర వాసులు.

# గ్యాస్ ధరలు పెంచడం దారుణం

## మంత్రి హరీష్ రావు

**మేడ్చల్**



గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లో నిర్వహించిన నిరసన ప్రదర్శన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల మీద కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్ బండ వేసింది. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచింది. తరుచూ సిలిండర్ ధర పెంచుతూ వంటింట్లో మంట రేపుతున్నది. డొమెస్టిక్ సిలిండర్ పై రూ. 50 చొప్పున, కమర్షియల్ సిలిండర్ పై రూ. 350 చొప్పున పెంచడం దారుణమైన చర్య అని అన్నారు. రెండు లక్షల 14 వేల కోట్ల రూపాయలను యూపీఏ ప్రభుత్వం హయాంలో సబ్సిడీ కింద ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం 40,000 కోట్ల సబ్సిడీ ఇస్తుందంటే ఎంత తగ్గించిందనేది అర్థమవుతుంది. 2014 లో బిజెపి అధికారం లోకి వచ్చినప్పుడు ఒక్కో సిలిండర్ మీద 350 సబ్సిడీ ఉండే, క్రమంగా తగ్గిస్తూ ఇప్పుడు సున్నా చేశారు. దేశంలో వాణిజ్య సిలిండర్ ధరలు పెరగడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి. నాడు గ్యాస్ ధరలు 400 ఉంటే అప్పటి బిజెపి నేతలు గగ్గోలు పెట్టారు. స్మృతి ఇరానీ గ్యాస్ బండ తో రోడ్ల మీద ధర్నా చేసింది. ఇప్పుడు అదే స్మృతి ఇరాని కేంద్ర మంత్రిగా ఉంది. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని అన్నారు.

ఉపాధిహామీ పథకంలో 30 వేల కోట్లు కోత పెట్టిర్రు. పిఎం కిసాన్ యోజనలో భారీగా లబ్ధిదారులను తగ్గించారు. అన్ని సంక్షేమ పథకాలపై కోతలు పెట్టి పేదల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. ప్రధానమంత్రి ఎందుకు చాయి పే చర్చ పెడుతున్నారు సిలిండర్ ధరలు పెంచడం వల్ల చాయ్ అమ్ముకునేవారి పై భారం పడ్తలేదా. చాయి బండి కాడ చర్చ పెట్టండి 400 సిలిండర్ ఈరోజు 1100 చేశామని. ఒకవైపు పెట్రోలు, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడి ప్రయాణాన్ని భారంగా మార్చిన మోదీ ప్రభుత్వం.. మరోవైపు వంటగ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ జేబులు గుల్ల అయ్యే దుస్థితిని తీసుకొచ్చింది. 2014లో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.410.50 ఉంటే.. తాజా పెంపుతో ఏకంగా రూ.1,155కు చేరింది. తొమ్మిదేండ్లలో కేవలం డొమెస్టిక్ సిలిండర్ ధరనే రూ.744.50 పెంచింది. అంటే దాదాపు 178 శాతం పెరిగిందన్నమాట .ఎన్నికలు అయిపోన ప్రతి సారి గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అనవాయితీగా మారింది.. మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర లో ఎన్నికలు అలా అయిపోయాయో లేదో మళ్ళీ ధర పెంచారు. త్వరలో కర్ణాటక ఎన్నికలు వస్తున్నాయి, అవి అయిపోగానే మళ్ళీ పెంచుతారు. అంటే ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెబుతారు ఎన్నికలు కాగానే అడ్డగోలుగా ధరలు పెంచుతారని అన్నారు. ఎన్నికలు రాగానే 10 పైసలు తగ్గించి ఎన్నికలు అయిపోగానే 100 రూపాయలు పెంచుతున్నాడు మోడీ. బిజెపి పాలనలో ప్రజల తలసరి ఆదాయం డబుల్ కూడా కాలేదు కానీ, సిలిండర్ ధర మాత్రం మూడు రెట్లు పెరిగింది. అంటే అప్పుడు 100 సంపాదించే వాడు 200 కూడా సంపాదించడం లేదు కానీ, ఖర్చు మాత్రం 300 అయ్యింది. గ్యాస్ సబ్సిడీ తగ్గిస్తూ కేంద్రం ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నది. 2019 లో 37,209 కోట్ల సబ్సిడీ ఉంటే, 2023 లో 180 కోట్లకు తగ్గించింది. ఆ సబ్సిడీ కూడా 9 కోట్ల ఉజ్వల స్కీమ్ వారికి మాత్రమే పోతది, మిగతా వాటికి ఎత్తి వేసింది. అంటే పేదోళ్లను మరింత నిరుపేదగా, మధ్య తరగతి వాళ్ళని పేదలుగా తయారు చేస్తున్నావు. బిజెపి అచ్చే దిన్ అంటే గిట్ల ఉంటది. మీ పాలన అచ్చే దిన్ కాదు, మీ ధరల పెరుగుదల చూసి సామాన్యుడు భయపడి రోజు సచ్చేదిన్ అవుతున్నదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందిస్తుంటే, సిలిండర్ ధరలు ఫ్రెంచి ప్రజలపై భారమేస్తున్నారు. బిజెపికి ఆదానితో సంబంధం ఉంది కానీ, ఆమ్ ఆద్మీతో సంబంధం లేదని మరోసారి రుజువైంది. బిజెపి అంటే, భారత జనులను పీడించే పార్టీ. గల్లి మీటింగ్ కి వచ్చే బిజెపి నాయకులను తరిమికొట్టాలి. అందుకే పేద ప్రజలను ముంచుతున్న బిజెపిని ప్రజలు ముంచుదామని చూస్తున్నారు. అప్పు చేసి పప్పు కూడు అంటరు, కనీసం మీరు అప్పులు చేసినా, ధరలు పెంచి పేదలకు పప్పు కూడు కూడా దూరం చేశారు. దేశంలో అక్క చెల్లెలు అందరినీ సబ్సిడీ ఇస్తామని మోసం చేసింది ప్రభుత్వం. పేదలు రైతులు మహిళలు విద్యార్థులు ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతున్న బిజెపి పాలనకు చరమగీతం పాడే రోజులు వచ్చాయని మండిపడ్డారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## ముస్తాబైన విశాఖ

**విశాఖపట్టణం:**

ఈ నెల 3, 4 తేదీల్లో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో వేదికలు సిద్ధం చేశారు. సుమారు 2 లక్షల 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వేదికలు రెడీ అయ్యాయి. ఏడుగురు కేంద్ర మంత్రులు, 40 దేశాల నుంచి రాయబారులు, పాతిక దేశాల ప్రతినిధులు, మన దేశానికి చెందిన 30 మంది పారిశ్రామిక దిగ్గజాలు విశాఖ రాబోతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై సెషన్స్ వారీగా ఎక్స్‌పర్ట్స్‌తో చర్చలు ఉంటాయి. మొత్తం పాతిక ప్రత్యేక విమానాల్లో అతిథులు రానుండగా.. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో 18 ఫ్లైట్స్‌కు మాత్రమే పార్కింగ్‌కు సరిపడా సౌకర్యాలున్నాయి. మిగతా వాటిని రాజమండ్రిలో పార్కింగ్ చేయాలని నిర్ణయించారు. ఇన్వెస్టర్స్ సమ్మిట్ కోసం వంద కోట్లతో విశాఖ నగరాన్ని 100 కోట్లతో సుందరీకరించారు. పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. ఏర్పాట్లపై టీవీ9తో ప్రత్యేకంగా మాట్లాడారు జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున్. విశిష్ట అతిథులకు ఎంజెఎం బీచ్ పార్క్‌లో గాలా డిన్నర్‌కు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారాయన. ఆ డిన్నర్‌లో సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. పెట్టుబడుల సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్.. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి రాష్ట్రంలో పుష్కలంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా 11 ఇండస్ట్రియల్ కారిడార్స్ అభివృద్ధి చెందుతూ ఉంటే అందులో మూడు ఏపీలో ఉన్నాయని గుర్తుచేశారు. పెట్రో కెమికల్ కారిడార్, మారిటైమ్ ఆధారిత పారిశ్రామికీకరణ, గ్రీన్ ఎనర్జీ రంగాలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు.

## హెచ్ సీయూ టాప్

**హైదరాబాద్ :**

దేశంలోని యూనివర్సిటీల్లో 'హెచ్‌సీయూ' అగ్రస్థానం, ప్రకటించిన నేచర్ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి అరుదైన గుర్తింపు లభించింది. దేశంలోని యూనివర్సిటీల విభాగంలో మొదటి స్థానంలో నిలిచినట్లు నేచర్ ఇండెక్స్ సంస్థ తాజాగా ప్రకటించింది. అంతర్జాతీయ జర్నల్‌గా ప్రపంచంలోనే పేరొందిన ఆ సంస్థ పలు పరిశోధన పత్రాలను ప్రచురించడంతోపాటు విశ్వవిద్యాలయాలు, సాంకేతిక పరిజ్ఞాన సంస్థల పనితీరును విశ్లేషిస్తుంది. ఇందుకోసం ఆయా విశ్వవిద్యాలయాలు, సాంకేతిక పరిజ్ఞాన సంస్థల పరిశోధన పత్రాల ర్యాంకింగ్‌లను పరిగణనలోకి తీసుకుంటుంది. విభిన్నంగా, నాణ్యంగా ఉన్న పత్రాలను అన్నికోణాల్లో పరిశీలించి అత్యుత్తమమైన వాటిని ఎంపిక చేస్తుంది. వాటి ద్వారా సమాజానికి జరిగిన, జరగనున్న మేలు, భవిష్యత్తులో రాబోయే మార్పులను విశ్లేషిస్తుంది. ఈ నివేదికలో యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ, యూనివర్సిటీ ఆఫ్ కోల్‌కతా, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ వంటి దిగ్గజ విశ్వవిద్యాలయాలను వెనక్కినెట్టి హెచ్‌సీయూ అగ్రస్థానంలో నిలవడం విశేషం. నేచర్ ఇండెక్స్ సంస్థ.. పరిశోధనలను, వాటి ఫలితాల ఆధారంగా ఆయా సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నుంచి 300 వరకూ స్థానాలను ప్రకటిస్తుంది. ఈ సంస్థ ద్వారా పొందిన స్థానాలు చాలా విలువైనవి. వీటి ద్వారా విదేశీ వర్సిటీలు, పరిశోధన సంస్థలు, పరిశ్రమలు ఆయా విశ్వవిద్యాలయాలతో మరిన్ని పరిశోధనలకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. నేచర్ ఇండెక్స్ ఈ స్థానాలను ఇచ్చేందుకు 2021 డిసెంబరు 1, నుంచి 2022 నవంబరు 30 వరకు మధ్య కాలాన్ని పరిగణనలోకి తీసుకుంది. 12 నెలల్లో విశ్వవిద్యాలయాలు, సాంకేతిక పరిజ్ఞాన సంస్థలు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో జరిగిన పరిశోధనలను పరిశీలించింది. దేశంలోని వంద విశ్వ విద్యాలయాల్లో తొలిస్థానం దక్కించుకోవడం గర్వకారణమని హెచ్‌సీయూ ఉపకులపతి ప్రొ. బీజేరావు అన్నారు. అన్ని విభాగాలు, శాస్త్ర సాంకేతిక పరిశోధనల్లో ఆచార్యులు, అధ్యాపక బృందం, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శిస్తున్నారు. గతేడాదితో పోల్చితే నేచర్ ఇండెక్స్ తీసుకున్న విభాగాల్లో మా విశిష్టత పెరిగింది. ఇంతేకాదు.. నాలుగేళ్ల నుంచి వరుసగా ప్రథమస్థానంలోనే ఉన్నాం. ఈ విజయంతో వచ్చే ఏడాది ప్రతి విభాగంలోని ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి విశ్వవ్యాప్త గుర్తింపునకు కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## చట్టరీత్యా వినియోగదారులకు రక్షణ

**కాకినాడ**

వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం 1986 నుండి ఒక చట్టం అమలులోకి వచ్చిందని జాతీయ వినియోగదారుల సంఘ ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. డబ్బులు చెల్లించి పొందే సేవలు లేదా కొనుగోలు చేసిన వస్తువులు చికాకు పెడితే వినియోగదారుల హక్కుల కింద ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సేవల్లో లేదా కొనుగోలు చేసిన వస్తువులలో నాణ్యత లోపించినా, నష్టం కలిగినా పరిహారం పొందవచ్చు అని అన్నారు. బాధితులు న్యాయవాదిని ప్రత్యేకంగా పెట్టుకోవలసిన అవసరం లేదన్నారు. నేరుగా కేసు వేసి వాదించుకోవచ్చు అని అన్నారు. ఈనాడు పాలు, నూనె ఇలా అన్నీ కూడా కల్తీ జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . వినియోగదారులు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1967, 1800 425 0082 నెంబర్ల ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని హరిబాబు తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో హరిబాబును ఘనంగా సత్కరించారు.

## డేటా సెంటర్ కేటాయింపులపై పునరాలోచన

**విశాఖపట్టణం:**

గౌతమ్ అదానీ కంపెనీలపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్టు నేపథ్యంలో విశాఖలో అదానీకి జరిపిన భూకేటాయింపులపై ప్రభుత్వం పునరాలోచనలో పడినట్టు తెలుస్తోంది. విశాఖలో మార్చి మూడు, నాలుగు తేదీల్లో గ్లోబల్ ఇన్విస్టెమెంట్ సమ్మిట్ జరుగనున్న దృష్ట్యా అదానీ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఇది వరకే ఖరారు చేశారు. అయితే అంతర్జాతీయంగా అదానీ డొల్ల కంపెనీలపై విమర్శలు రావడంతో శంకుస్థాపనను ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం విశేషం. విశాఖ భూ ప్రాజెక్టుకూ జాతీయ బ్యాంకులో రుణం కోసం దరఖాస్తు చేసుకునే దిశగా పావులు కదుపుతున్నట్లు ఎపిఐఐసి అధికారుల ద్వారా తాజాగా తెలిసింది. రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం పోర్టులు, ఆయిల్ కంపెనీలతో అక్రమ ఒప్పందాలు, భూముల కేటాయింపులతో అనుచిత లబ్ధిని చేకూర్చిన వైనంపై జగన్ సర్కారు తాజాగా బోనులో నిలబడింది. ఇదివరకే విశాఖలోని మధురవాడ సర్వే నెంబరు 409లో 130 ఎకరాలను 'అదానీ గ్రూప్ డేటా ఎనలటిక్స్ సెంటర్ (డిఎసి)' కోసం చేసిన అక్రమ భూ కేటాయింపుల విషయం తాజాగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మధురవాడ, కాపులుప్పాడ వంటి చోట్ల గజం స్థలం రూ. లక్షకు పైగా పలుకుతున్న నేపథ్యంలో రూ. 4 వేల కోట్లకు పైగా ఉన్న స్థలాన్ని కేవలం రూ. 130 కోట్లుకే కారుచౌకగా అదానీ డేటా సెంటర్ కోసం జగన్ ప్రభుత్వం ఇచ్చేసింది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం 2012 సెప్టెంబర్ 14 నాటి జిఒ ఎంఎస్ 571 ద్వారా నోటిఫై చేసిన భూ వినియోగ విధానం ప్రకారం చూస్తే ప్రజాప్రయోజనాల కోసం ప్రైవేట్ ఏజెన్సీలు, సంస్థలకు లీజుకు ఇచ్చిన భూమికి సంవత్సరానికి లీజు, అద్దె దాని మార్కెట్ విలువలో 10 శాతం కంటే తక్కువగా ఉండకూడదు. దీని ప్రకారం చూసుకున్నా సరే ఏటా రూ. 400 కోట్లును డేటా సెంటర్ నుంచి రాబట్టాల్సి ఉంది. కానీ ప్రభుత్వం రూ. 130 కోట్లకు 130 ఎకరాలనూ కేటాయించడం ఏ చట్టం ప్రకారం చేసింది ? సహజ వనరులను ప్రైవేట్ వ్యక్తులకు ఎలా కట్టబెట్టింది ? అన్న ప్రశ్నలకు ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. ఈ నెల 3న అదానీ డేటా సెంటర్‌కు మధురవాడలో 130 ఎకరాల్లో శంకుస్థాపన చేయడానికి ఇదివరకే సన్నాహాలు మొదలయ్యాయని, ఈలోగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, అదానీ వ్యవహారంపై అంతర్జాతీయంగా జరుగుతున్న చర్చ నేపథ్యంలో ఆ కార్యక్రమం విశాఖలో రద్దయిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ఎన్నికల కోడ్ ఇటీవల అమల్లోకి రాగా రెండు నెలల క్రితమే గ్లోబల్ సమ్మిట్ విశాఖలో నిర్వహిస్తున్న నిర్ణయం జరిగి పనులన్నీ చకచకా సాగిపోతున్నాయి. అదానీ ప్రాజెక్టు మాత్రమే అటకెక్కడం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నది స్పష్టంగా తెలుస్తోంది.

## కాంగ్రెస్ పార్టీకి ఊపిరి వచ్చిందా

**హైదరాబాద్ :**

తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకుంటుందా? గతంలో కంటే కొంత బెటర్‌గా కనిపిస్తుందా? అధికార పార్టీ బీఆర్ఎస్ పై వ్యతిరేకత కాంగ్రెస్ సమర్థవంతంగా తన వైపు తిప్పుకుంటుందా? అంటే కొంత మేర అవుననే అనిపిస్తుంది. కొన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుంటున్నట్లు తెలుస్తోంది. కొన్ని సంస్థలు చేసిన సర్వేలోనూ కాంగ్రెస్ పట్ల జనంలో సానుభూతితో పాటు ఒక్కసారి అధికారం ఇస్తే పోలా అన్న ధోరణి కనిపిస్తుందన్నది స్పష్టమయింది. బీఆర్ఎస్‌ను వెనక్కు నెట్టి కాంగ్రెస్ ఎంత మేరకు పుంజుకుంటుందన్నది అందరినీ తొలుస్తున్న ప్రశ్నే అయినప్పటికీ జనంలో మార్పు కోరుకుంటున్నారన్నది మాత్రం వాస్తవం. జనం ఎంత పాలన బాగా చేసినా మార్పు కోరుకుంటారు. ఇది మానవ నైజం. ఒడిశా, గుజరాత్ వంటి రాష్ట్రాలను మినహాయిస్తే మిగిలిన రాష్ట్రాల్లో మార్పు తప్పనిసరి. ఒకసారి పాలన బాగుంటుంది. రెండోసారి పాలన సుమారుగా అనిపిస్తుంది. మూడోసారి ఎన్నికలకు వచ్చే సరికి విసుగొచ్చేస్తుంది. మంత్రుల వ్యవహారశైలి, అధికారుల పనితీరు వంటివి కూడా పాలనపై ప్రభావం చూపిస్తాయి. అది ఎన్నికల సమయంలో ప్రజల్లో బయటకు వస్తుంది. ఇది ఎక్కడైనా జరిగేదే. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సొంతమూ కాదు. ఎంత మంచిగా పరిపాలించినా అందులో లోటుపాట్లు సహజం. తృప్తి పడే వారికంటే అసంతృప్తికి లోనయ్యే వారి సంఖ్య అధికార పార్టీకి రోజుకు రోజుకూ పెరిగిపోతుండటం సహజమే. అయితే బీజేపీ ఇక్కడ బీఆర్ఎస్ తర్వాత స్థానంలో ఉందని నమ్మించేలా చేశారు. కానీ అది భ్రమ మాత్రమే. ఇక్కడ బీజేపీకి సరైన ఓటు బ్యాంకు లేదు. అలాగే సంస్థాగతంగా కూడా పార్టీ బలంగా లేదు. 2019లో నాలుగు పార్లమెంటు స్థానాలు గెలవడంతో తాము అధికారంలో వస్తామని ఆ పార్టీ భావిస్తూ ఎన్నికలకు వెళ్లడంలో తప్పేమీ లేదు. కానీ కాంగ్రెస్‌ను అంత సులువుగా అంచనా వేయడానికి వీలులేదు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ అది. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో క్యాడర్‌తో పాటు ఓటు బ్యాంకు ఉన్న కాంగ్రెస్ త్వరితగతిన పుంజుకోవడం పెద్ద విశేషమేమీ కాదు. ప్రజలు ఒక్కసారి చూద్దాం అని భావిస్తే సునామీ తప్పదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇప్పటికే ఉమ్మం ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో కాంగ్రెస్ పుంజుకుందన్న వార్తలు వస్తున్నాయి. అనేక సర్వేల్లో కూడా ఇదే స్పష్టమవుతుంది. కాంగ్రెస్ పుంజుకోవడానికి అనేక కారణాలున్నాయి. రాహుల్ భారత్ జోడో యాత్ర మాత్రమే కాదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు పాదయాత్ర చేస్తుండటంతో పాటు కొన్ని సమస్యలకు కాంగ్రెస్ అయితేనే పరిష్కారం చూపగలదన్న విశ్వాసం మరొక వైపు కనిపిస్తుందంటున్నారు. సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్నప్పటికీ అంతకు మించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇవ్వగలదని నమ్మే వారు కూడా ఇటీవల కాలంలో పెరిగారు. అందుకే కాంగ్రెస్‌ను ఆశామాషీగా చూసే వాళ్లకు వచ్చే ఎన్నికల్లో రిజల్ట్ ఒక పాఠం చెబుతాయని కూడా కాన్ఫిడెన్స్‌గా చెబుతున్నారు. మొత్తం మీద ఈ వార్తలు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తున్నా నేతలు ఐక్యతగా ఉండి పోలింగ్ వరకూ ఎలా వ్యవహరిస్తారన్న దానిపైనే ఆధారపడి ఉందన్నది కూడా ప్రశ్నార్థకమే.

## సైకో సైఫ్... రిమాండ్ రిపోర్ట్ లో కీలక అంశాలు

**వరంగల్ :**



వరంగల్ వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య కేసుకు సంబంధించి యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశమైంది. అయితే ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రీతి సీనియర్, డాక్టర్ సైఫ్ రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగుచూశాయి. సైఫ్ ఫోన్ లో 17 వాట్సాప్ చాట్స్ పోలీసులు పరిశీలించారు. ముఖ్యంగా రెండు విషయాలలో ప్రీతిని డాక్టర్ సైఫ్ టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఓ రోడ్డు ప్రమాదం కేసులో అనస్తీషియా రిపోర్ట్ ప్రీతి రాయడం, మరోవైపు రిజర్వేషన్ కారణంగా ప్రీతి ఫ్రీ సీటు పొందడంపై సైఫ్ ఆమెను టార్గెట్ చేసుకున్నాడని ప్రాథమికంగా గుర్తించారు. సైఫ్ ఫోన్ పరిశీలించిన పోలీసులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ పలు కీలక విషయాలను గుర్తించారు. అనుషా, భార్గవి, ఒఆఆ+ ఎనినీఇ-ఎనీబీబిబ వాట్స్ అప్ గ్రూప్ చాట్స్ వివరాలు సేకరించి పరిశీలించారు. అందులో అనస్తీషియా డిపార్ట్మెంట్ లో ప్రీతిని సూపర్వైజ్ చేస్తున్న సీనియర్, డాక్టర్ గా సైఫ్ ఉన్నాడు. రెండు ఘటనల ఆధారంగా ప్రీతిపై సీనియర్ సైఫ్ కోపం పెంచుకున్నాడు. డిసెంబర్ లో ఒక యాక్సిడెట్ కేస్ విషయం లో ప్రీతిని సైఫ్ గైడ్ చేశాడు. ఆ ప్రమాదానికి సంబంధించి ప్రిలిమినరీ అనస్తీషియా రిపోర్టును మెడికో ప్రీతి రాసింది. ప్రీతి రాసిన రిపోర్టును తమ వాట్సాప్ గ్రూప్ లో పెట్టి హేళన చేశాడు సైఫ్. టాలెంట్ తక్కువున్నా రిజర్వేషన్ లో ఆమెకు ఫ్రీ సీట్ వచ్చిందంటూ ప్రీతిని అవమానించాడు సైఫ్. తనతో ఏమైనా ప్రాబ్లమా అంటూ సైఫ్ ను ప్రశ్నించింది జూనియర్ డాక్టర్ ప్రీతి. తనతో ఏమైనా సమస్య ఉంటే సంబంధిత డిపార్ట్ మెంట్ హెచ్ఓడీ కి చెప్పాలని సైఫ్ కు ప్రీతి సూచించింది. ఈ కారణాలతో ప్రీతిపై మరింత పగ పెంచుకున్న సైఫ్.. జూనియర్ ప్రీతిని వేధించాలని నిర్ణయించుకున్నాడు. ప్రీతిని వేదించాలని తన స్నేహితుడు భార్గవ్ కు సైఫ్ చెప్పాడు. రెస్ట్ లేకుండా ప్రీతికి వరుస డ్యూటీ వేయాలని సూచించాడు సైఫ్. రెగ్యూలర్ గా గొడవలు, అభిప్రాయ బేధాలు వస్తున్న క్రమంలో ఫిబ్రవరి 21న హెచ్ఓడీ నాగార్జునకి ప్రీతి ఫిర్యాదు చేసింది. సైఫ్ తనను టార్గెట్ చేశాడని, తనతో సమస్య ఉంటే నేరుగా హెచ్ఓడీకి ఫిర్యాదు చేయాలని సూచించిన పట్టించుకోకుండా.. గ్రూపులో మెస్సేజ్ లు పెట్టి తన పనిని తప్పుపట్టడం, రిజర్వేషన్ లో ఫ్రీ సీట్ కొట్టావంటూ వేధిస్తున్నాడని సీనియర్ పై ఫిర్యాదు చేసింది. ప్రీతి ఫిర్యాదుపై స్పందించిన డాక్టర్లు మురళి, శ్రీకళ, ప్రియదర్శిని సమక్షంలో ప్రీతికి, సీనియర్ సైఫ్ కు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే ఆ కౌన్సెలింగ్ లో తప్పు ఎవరిదన్నదో తెలియదు కానీ ఆ మరుసటి రోజే ప్రీతి ఆత్మహత్యాయత్నం చేసింది. ఐదు రోజులపాటు ప్రాణాలతో పోరాడిన ప్రీతి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో కన్నుమూసింది. అయితే ప్రీతిది ఆత్మహత్య కాదని, హత్య చేసి డ్రామాలు చేశారని ప్రీతి తల్లిదండ్రులు, సోదరుడు సంచలన ఆరోపణలు చేశారు.

## భర్త ఇంటిముందు భార్య ధర్నా

**రాయచోటి**



నా భర్త శరణ్ నాకు కావాలంటూ శిబ్యాలలోని భర్త ఇంటి ముందరే భార్య భాగ్యలక్ష్మి ధర్నాకు దిగింది. భాగ్యలక్ష్మి అదే గ్రామంలో వాలంటీర్ గా పనిచేస్తోంది. ఒక చేతిలో చంటి పిల్లాడితో మరో చేతిలో సూపర్ వాస్మోల్ బాటిల్ తో మౌనపోరాటం చేస్తోంది. పలు మార్లు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించినా భర్త, అత్త మామలలో మార్పు కనపడలేదని అంటోంది. భర్త ఇంకొక వివాహం చేసుకోవడానికే నన్ను వేదిస్తున్నాడని ఆరోపించింది. ఇంకో అమ్మాయితో దిగిన ఫోటోలను తనకే పంపి వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటుంది. .

## వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా దగదర్తి మండలం ఉలవపాళ్ల జాతీయ రహదారిపై పెట్రోల్ బంకు ఎదురుగా రమేష్ అనే వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అల్లూరు చెందిన రమేష్ (42) చేపల వేటకు వెళ్తుండేవాడని, పూర్తిగా మద్యానికి బానిసై ఇంట్లో భార్యతో గొడవలు పడుతూ మూడు రోజుల క్రితం ఇంటి వద్ద నుండి వెళ్లిపోయాడని సమాచారం. ఇంట్లో గొడవలతో మనస్తాపం చెందిన ఇతను బుధవారం ఉలవపాళ్ల వద్దకు వచ్చి ఎవరూ లేని చోట చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ప్రాథమిక సమాచారం. దగదర్తి ఎస్ఐ సుమన్, సిఐ రాజేష్ మృతుడిని పరిశీలించి జేబులో ఉన్న వివరాల మేరకు వారి బంధువులకు సమాచారం తెలిపారు. పోస్ట్ మార్టం కొరకు కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

## విద్యుత్ ఘాతంతో మృతి

**కమాన్ పూర్**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన సందేవేన కోమలత కు రూ. 5 లక్షల చెక్కు ను గురువారం పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అందించారు. కొమలత భర్త సందేవేన శంకర్ తన గృహం లో విద్యుత్ ఘాతంతో గత సంవత్సరం మృతి చెందారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి విద్యుత్ ఘాతంతో మృతి చెందిన వారికి వచ్చే రూ. 5 లక్షల ను ఎన్పీడీసీఎల్ విద్యుత్ సంస్థ నుండి నష్టపరిహారం కింద ఈ చెక్కు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు తో పాటు మంథని ఎంపీపీ కొండా శంకర్, జడ్పిటిసి తగరం శంకర్ లాల్ , మాజీ మార్కెట్ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, ఎండీ. ఇబ్రహీం, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు భాద్రపు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి సందేవేన కుమార్, చందుపట్ల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

**యాదాద్రి**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.... ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు ఉదయం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సేవ పై ప్రధాన ఆలయం నుంచి తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తూ కొండపైన గల విష్ణు పుష్కరణి లో స్వామివారి చక్రస్నాన ఘట్టం వైభవంగా జరిగింది. స్వామిఅమ్మవార్ల చక్రస్నాన మహాఘట్టంను అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు.. స్వామి అమ్మవార్లను చక్రస్నానం చేయించారు

చక్రస్నాన మహాఘట్టానికి భక్తులు భారీగా తరలివచ్చి తరించారు.. లక్ష్మీసమేతుడైన యాదాద్రీశుడు స్నానమాచరిస్తున్న సమయంలో భక్తుల జయజయ హర్షధ్వానాల మధ్య మార్మోగింది. "యాదాద్రివాసా, యాదగిరీశా, గోవిందా గోవిందా" ఈ కార్యక్రమంలో ఈవో గీత, అనువంశిక ధర్మకర్త బి. నరసింహామూర్తి, ఆలయ ప్రధానార్చకులు లక్ష్మి నరసింహచార్యులు తదితరులు పాల్గొన్నారు...

అలాగే ఫిబ్రవరి 21వ తేదీన స్వస్తివాచనం తో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు గురువారం అష్టోత్తర శత ఘటాభిషేకం తో ముగిసాయి.

## కూత పెట్టిన రోజా

**తిరుపతి,**

ఎన్టీఆర్ కృష్ణ జిల్లా జగ్గయ్యపేటలో మంత్రి రోజా విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి కాసేపు సరదాగా గడిపారు. ౘఎఓ ప్రసాద్ స్మారక మహిళా కబడ్డీ పోటీల ముగింపునకు ముఖ్య అతిథిగా మంత్రి ఆర్కే రోజా హాజరయ్యారు. మహిళ కబడ్డీ పోటీల్లో మంత్రి ఆర్కే రోజా, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక, సామినేని విమల భాను విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. ఈ పోటీల్లో విజేతలకు మంత్రి రోజా బహుమతులను అందజేశారుఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ.. మహిళలంటే వంటింటి కుందేళ్లు కాదన్నారు. ఒక్కసారి మహిళలకు అవకాశమిస్తే అద్భుతాలు సృష్టిస్తూ ఆకాశంలోకి దూసుకు పోతారని చెప్పారు. ఏపీ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. అంతేకాదు సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతని ప్రశంసల వర్షం కురిపించారు

# ఆదానీ కుంభకోణం భారం పేదలపైనా

**నందిగామ**

కేంద్ర బిజెపి ప్రభుత్వం గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధర రు.50, వాణిజ్య సిలెండర్ రు.350 నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నందిగామ గాంధీ సెంటర్లో ధర్నా నిర్వహించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు కె.గోపాల్ మాట్లాడుతూ.. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ ధరలు రెండు నెలల వ్యవధి లో రెండు సార్లు పెంచడం దారుణం. నాలుగు సంవత్సరాల క్రితం వరకు రు.417 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ ధర నేడు రు.1155కు పెరిగింది. ప్రభుత్వం సబ్సిడీ జమలు రెండు సంవత్సరాల నుండి నిలిపివేసింది. ఇప్పటికే గృహ వినియోగానికి సబ్సిడీ క్రింద ఇచ్చే సిలెండర్ల సంఖ్య కుదించారు. ఇది పూర్తిగా పేద, మధ్యతరగతిపై దాడి తప్ప మరొకటి కాదు. వాణిజ్య సిలెండరు ఒక్కసారిగా రు.350 పెంచడం వల్ల




స్వీయ ఉపాధి పొందుతున్నవారు, చిరు వ్యాపారులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ధరలు పెరుగుతాయి. ఆర్థిక మాంద్యం వలన చితికిపోతున్న స్వయం ఉపాధి మరింత దుర్భరస్థితికి చేరుకుంటుంది. ఉపాధి లేక, వేతనాలు చాలక ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వం మూలిగే నక్కపై తాటి పండులా భారాలు మోపడం గర్హనీయమని అన్నారు. మరోవైపు కార్పొరేట్లకు రాయితీలిచ్చి దేశాన్ని దోచి పెడుతున్నారు. ఆదానీ కుంభకోణం నుంచి బయటపడటానికి భారం పేదలపై వేస్తున్నారన్నారు. వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించి, సబ్సిడీని పునరుద్ధరించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదని అన్నారు. పెంచిన ధర ఉపసంహరించేవరకు ఎక్కడికక్కడ నిరసనలు చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమం మండల కమిటీ సభ్యులు జి గోపి నాయక్,సయ్యద్ ఖాసిం, బచ్చులకూర లాజర్ ఉప్పు (శీను, పుల్లయ్య ,వెంకయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సేవలే లక్ష్యంగా రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థులు

**కాకినాడ :**

సేవ చేయడమే లక్ష్యంగా కాకినాడలోని 1978వ సంవత్సరంనకు చెందిన కాకినాడ రెడ్ కాన్వెంట్ విద్యార్థులు పనిచేస్తున్నారు. రెడ్ కాన్వెంట్ చారిటబుల్ ట్రస్ట్ తరపున గడిచిన ఆరేళ్ల కాలంలో సుమారు 83 లక్షల రూపాయలతో వివిధ రూపాల్లో వారు సేవలను నిర్వహించారు. గురువారం కాకినాడ లైన్స్ క్లబ్ హాలులో మూడు రూపాల్లో సేవలను ట్రస్ట్ సభ్యులు అర్హులకు అందించారు. 40 మందికి కళ్ళజోళ్ళు, దుస్తులతో పాటు శ్రీహరి అనే వ్యక్తికి 54 వేల రూపాయలు విలువచేసే వినికిడి యంత్రాలు, బీసీఇ చదువుతున్న విద్యార్థిని ప్రియాంకకు 20వేల రూపాయల స్కాలర్షిప్లను ట్రస్ట్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బచ్చు కమల్ బాబు మాట్లాడుతూ ట్రస్ట్ ప్రారంభించి గడచిన ఆరేళ్ల కాలం నుండి ఇప్పటివరకు సుమారు 85 లక్షల




రూపాయల విలువ చేసే సేవలను వివిధ రూపాలలో అందించామన్నారు. ఈ సేవలలో భాగంగా విద్యా, వైద్య వంటి సేవా రంగాలకే ట్రస్టు సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయం అందించి దాంతో ఆ సహాయ కార్యక్రమాలు చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులకు కమల్ అభినందనలు తెలిపారు. ట్రస్ట్ సభ్యుల ఆదర అభిమానాభిమానాలు, ఆర్థిక సహాయంతో మరింత ముందుకు సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని కమల్ బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాదం బాలకృష్ణ, ఎస్ పాపారావు, డాక్టర్ శేషగిరిరావు, బి శారద, ఎన్ కళ్యాణి, పి శ్రీనివాస్, బోడా ఆనంద్, ఆర్ రమణ మూర్తి, వి మధుసూదన్, లలిత్ కుమార్ జైన్, టి పద్మనాభం, వి సురేష్, వివి రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పై సుప్రీం కోర్టుకు సర్కార్

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ మధ్య సంబంధాలు పూర్తి స్థాయిలో సామరస్యంగా మారలేదని మరోసారి స్పష్టమయింది. అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపిన బిల్లులపై గవర్నర్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. దీనిపై గతంలో తెలంగాణ మంత్రులు విమర్శలు గుప్పించారు. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లింది. గవర్నర్ బిల్లులను ఆమోదించడంలేదని.. వెంటనే నిర్ణయం తీసుకునేలా గవర్నర్ ను ఆదేశించాలని కోరింది. మొత్తం పది బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉభయ సభలు ఆమోదముద్ర వేసిన 8 బిల్లుల్లో ఒక్క బిల్లును మాత్రమే ఆమోదించారు. ఏడు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించిన బిల్లుల్లో ద్రవ్య వినిమయ బిల్లుకు వెంటనే ఆమోదముద్ర వేసిన గవర్నర్ తమిళి సై మరో మూడు బిల్లులపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో పది బిల్లులపై గవర్నర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. బడ్జెట్ సమావేశాల ముందు రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్ మధ్య విభేదాలు తలెత్తాయి. బడ్జెట్‌ను ఆమోదించకపోవడంతో తెలంగాణ సర్కార్ హైకోర్టుకె? వెళ్లింది. హైకోర్టు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది, రాజ్‌భవన్ తరఫున న్యాయవాది చర్చలు జరిపారు. ఇరువురి మధ్య సఖ్యత కుదరడంతో బడ్జెట్



సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి తెలంగాణ సర్కార్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వం, గవర్నర్ మధ్య ఉన్న వివాదాలు ఇక కొలిక్కి వచ్చినట్లేనని కొన్నినెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులకు కూడా ఆమోద ముద్ర పడుతుందని ప్రభుత్వం భావించింది. కానీ ఇప్పటికీ గవర్నర్ ఆమోదం తెలుపలేదు. పైగా మరో మూడు బిల్లులపైనా నిర్ణయం తీసుకోలేదు. విశ్వవిద్యాలయాల్లో నియామకాల కోసం తెచ్చిన కామన్ రిక్రూట్‌మెంట్‌బోర్డు ఏర్పాటు కోసం , సిద్దిపేట జిల్లా ములుగులో ఏర్పాటు చేసిన అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ విశ్వవిద్యాలయంగా మారుస్తూ తెచ్చిన బిల్లు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ, జీహెచ్‌ఎంసీ, పురపాలక చట్టాలకు సవరణ, పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ, అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణ ఇలా ఏడు బిల్లులను ప్రభుత్వం తెచ్చింది. వీటిని అసెంబ్లీ, మండలిలో ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపింది. వీటిలో జీఎస్టీ చట్ట సవరణ బిల్లును మాత్రమే గవర్నర్ ఆమోదించడంతో చట్టంగా రూపుదాల్చింది. మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా ఉభయ సభలు వ్యవసాయ విశ్వవిద్యాలయం, పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులు ఆమోదం తెలిపాయి. వీటికి గవర్నర్ ఆమోదం తెలపలేదు. బడ్జెట్‌కు సంబంధించిన రెండు ద్రవ్య వినిమయ బిల్లులకు నిన్న గవర్నర్ ఆమోదం తెలిపారు. గత సమావేశాల్లోని 7, తాజాగా 3 కలిపి మొత్తం పది బిల్లులపై గవర్నర్ ఆమోదించలేదు. వీటి కోసం సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్ వెళ్లింది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ వ్యవహారం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. రాష్ట్ర క్యాబినెట్ సిఫార్సు చేసిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను న్యాయసలహా మేరకే నిర్వహిస్తానని గవర్నర్ మంకుపట్టు పట్టారు. దీనిపై పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు గవర్నర్ రాజ్యాంగం ప్రకారం పనిచేయాలని స్పష్టం చేసింది. క్యాబినెట్ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని సిఫారసు చేసినప్పుడు.. గవర్నర్ దానికి కట్టుబడి ఉండాలని క్యాబినెట్ సలహాలను స్పష్టంగా పాటించాలని స్పష్టం చేసింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం చురుకుగా ఆలోచించి.. వెంటనే తెలంగాణ గవర్నర్ వ్యవహారశైలి కూడా రాజ్యాంగ విరుద్ధంగా ఉందని.. పిటిషన్ వేసింది.

# నవీన్ హత్య దర్యాప్తులో పోలీసులు విస్తుపోయే నిజాలు

**హైదరాబాద్ :**

నవీన్ హత్య దర్యాప్తులో పోలీసులు విస్తుపోయే నిజాలను వెలుగులోకి తెచ్చారు. హత్య తరువాత నిందితుడు తన స్నేహితుడు హసన్, స్నేహితురాలు నిహారిక, తండ్రికి ఘటన గురించి చెప్పాడని పోలీసులు తేల్చారు. అందరికీ తెలిసినా ఈ విషయాన్ని ఏ ఒక్కరూ పోలీసులకు చెప్పలేదని ఖాకీలు కన్నెర్రజేస్తున్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు చాలా సీరియస్‌గా ఉన్నారు. ఇక ఇవాళ విచారణలో హరిహరకృష్ణ, అతని స్నేహితురాలు ఒక్కరూ సహకరించలేదని పోలీసులు చెబుతున్నారు. అయితే ఇంతటి హత్యను కూడా చాలా తేలికగా తీసుకున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడి కస్టడీ విచారణ ముగిస్తే ఆధారాలతో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ త్వరగా పూర్తిచేసేలా పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే హరిహరకృష్ణ, నిహారికను మూడు సార్లు పోలీసులు విచారించారు. అంతేకాదు.. సఖి సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇప్పించినా అమ్మాయి తీరు మారలేదని పోలీసులు చెబుతున్నారు. తాము చాలా పేదరికానికి చెందిన వారని.. అమ్మాయి కుటుంబ సభ్యులు మాత్రం పోలీసులు ఎదుట రోదిస్తున్నారు. కౌన్సిలింగ్ ఇప్పించినా, కుటుంబ సభ్యులు ఇంత బాధపడుతున్నా నిహారికలో ఇసుమంత కూడా పశ్చాత్తాపం లేకపోవడం గమనార్హం.

**హసన్ పోలీసులకు ఏం చెప్పాడు..?**

నవీన్ హత్య కేసులో హరిహరకృష్ణ బెస్ట్ ఫ్రెండ్ హసన్‌ను కూడా పోలీసులు విచారించారు. హత్య తర్వాత నిందితుడు బ్రహ్మణపల్లిలోని హసన్ ఇంటికి వెళ్లాడని పోలీసులు తేల్చారు. అతని చొక్కాపై రక్తపు మరకలతోనే అక్కడికి వెళ్లినట్లు విచారణలో స్పష్టమైంది. అసలేం జరిగింది..? ఆ రక్తమేంటి..? అని ఫ్రెండ్‌ను ప్రశ్నించినట్లు హసన్ పోలీసులకు చెప్పాడు. 'ఒక వ్యక్తిని చంపానని నాకు చెప్పాడు కానీ.. ఎవరు అనేది మాత్రం చెప్పలేదు. మా ఇంట్లో స్నానం చేసి వెళ్ళి పోయాడు. ఆ సమయంలో హరిహరకృష్ణ మద్యం మత్తులో ఉన్నాడు. మా ఇంటిలో ఉన్నప్పుడే చాలా మందికి హరిహర కాల్ చేశాడు. నవీన్‌ను హత్య చేసిన తర్వాత నిహారికకు కాల్ చేసి వరంగల్ వెళ్లాడు. పోలీసుల ఎదుట లొంగిపోవాలని నేను చాలాసార్లు చెప్పాను. హరిహరకృష్ణ మాత్రం తండ్రికి చెప్పిన తర్వాతే పోలీసులు ఎదుట లొంగిపోతానని నాకు చెప్పాడు' అని విచారణలో పోలీసులకు హసన్ వివరించాడు. అయితే.. 'అంతా తెలిసినా కూడా కనీసం పోలీసులకు ఎందుకు చెప్పలేదు' అని హసన్‌పై ఖాకీలు సీరియస్ అయ్యారు. అవసరమైతే మరోసారి విచారణ రావాల్సి వస్తుందని హసన్‌కు పోలీసులు చెప్పారు.

**ఎఫ్ఐఆర్‌లో ఏముందంటే..?**

నవీన్ హత్య కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లోని కీలక విషయాలను పోలీసులు వెల్లడించారు. ఈ కాపీని హయత్‌నగర్ కోర్టుకు సమర్పించారు. దాని ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ చదివే సమయంలో నవీన్, ఓ యువతి ప్రేమించుకున్నారు. ఇద్దరూ సన్నిహితంగా మెలిగేవారు. ఆ తర్వాత గొడవలు జరగడంతో.. రెండేళ్ల కిందట విడిపోయారు. ఈ సమయంలో హరిహరకృష్ణ ఆ అమ్మాయికి ప్రపోజ్ చేయగా ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. తర్వాత నవీన్, ఆ అమ్మాయికి తరచూ ఫోన్లు, మెసేజ్‌లు చేస్తుండేవాడు. దీంతో నిందితుడు నవీన్‌పై కక్ష పెంచుకుని.. అతణ్నిఅంతమొందించాలని నిర్ణయిం చుకున్నాడని హయత్‌నగర్ కోర్టుకు సమర్పించిన ఎఫ్ఐఆర్ కాపీలో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు పేర్కొన్నారు. నవీన్‌ను హరిహరకృష్ణ హత్య చేసిన తీరు గురించి కూడా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో వివరించారు. "నవీన్‌ను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన హరిహరకృష్ణ.. అతణ్ని బైక్ పై నుంచి కింద పడేసి, అతడు తేరుకునేలోగా గొంతు నులిమి చంపేశాడు. ఆ తర్వాత కత్తితో మెడ కోసి.. తలను మొండెం నుంచి వేరు చేశాడు. ఆ తర్వాత మర్మాంగాన్ని కోసేసి... నవీన్ శరీరం నుంచి గుండెను బయటకు తీశాడు. చేతి వేళ్లను కూడా కట్ చేసి అక్కణ్నుంచి పరారయ్యాడు" అని పోలీసులు పేర్కొన్నారు. బైక్ డ్రైవ్ చేస్తున్న సమయంలో కూడా అతని చేతికి గ్లౌజులు ఉన్నాయని వారు అనుమానిస్తున్నారు. హత్యకు ముందుగానే నిందితుడు ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించుకుని ఉండవచ్చని వారు భావిస్తున్నారు.

# వైసీపీని నమ్మితే అధోగతి తప్పదు

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్**

**నంద్యాల**

ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన వైసిపి అరాచక దౌర్జన్యపాలన సాగిస్తున్నదని.. ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని నమ్మితే అధోగతి తప్పదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. గురు వారం టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రమైన నంద్యాలలోని ఆర్ఎస్ రోడ్డు బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ, ఎల్ఐసి ప్రధాన కార్యాలయం లలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కృపాకర్,అజ్మీర్, నాయకులు చాంద్, శరత్ , మీరావలి రెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందించి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతోందని, ప్రతి సంవత్సరం డీఎస్సీ తో పాటు, లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తామని పేర్కొని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, ఉద్యోగాలను భర్తీ చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల జీతాలు అందడం లేదని, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగుల సమస్యలతో పాటు, జాబ్ క్యాలెండర్ ప్రకటించి, ఉద్యోగాల భర్తీ చేపడతామన్నారు. రాష్ట్రంలో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటినన్నిటినీ భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని, నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్ యువత, ఉద్యోగులు గమనిం చాలన్నారు. తెలుగుదేశం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏ వి ఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

# కొడంగల్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా-రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :**

తెలంగాణలో ఈసారి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టకుండా నిలువరించాలని కాంగ్రెస్ బీజేపీ చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నాయి. చిన్నపాటి అవకాశాన్ని కూడా గోల్డెన్ ఛాన్స్‌గా వినియోగిం చుకుంటున్నాయి. బీఆర్ఎస్ ప్రత్యామ్నాయం మేమంటే మేమని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నిరూపించుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాలతో జనాల్లో తిరుగుతున్నాయి. ఇక బీఆర్ఎస్ గెలవదంటే.. గెలవదు అదిగో మరికొన్ని రోజుల్లోనే అధికారంలోకి వచ్చేస్తున్నామని కమలనాథులు చెప్పుకుంటున్నారు. కచ్చితంగా హంగ్ వస్తుందని కచ్చితంగా 'మా ప్లాన్స్ మాకున్నాయ్' అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలే చేశారు. వచ్చే ఎన్నికల్లో కొడంగల్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని రేవంత్‌రెడ్డి స్పష్టం చేయడంతో ఈ కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. అంతా ఓకే కానీ ఇప్పుడు గత పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన మల్కాజ్‌గిరి పరిస్థితేంటన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. కొడంగల్ నుంచి రేవంత్ పోటీచేస్తే.. మల్కాజ్‌గిరి నుంచి ఎవరు పోటీచేస్తారు..? అనేది ఎంత ఆలోచించినా ఆయన వీరాభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఎంత ఆలోచించినా అంతుచిక్కట్లేదట. ఎన్నికల సమయానికి పరిస్థితులను బట్టి ఏమైనా జరగొచ్చని పార్టీ శ్రేణులు అనుకుంటున్నాయట. అయితే రేవంత్ మాటలు విన్న మంత్రి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి చాలా హ్యాపీగా ఫీలవుతున్నట్లు అమాచారం

**మాస్టర్ ప్లాన్ ఇదేనా..?**

రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కచ్చితంగా హంగ్ వస్తున్నది కాంగ్రెస్ భావనట. అందుకే మొదట అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో తేల్చుకోవాలని కాంగ్రెస్ పెద్ద ప్లాన్‌తోనే ఉందట. అదెలాగంటే.. ఏయే నియోజకవర్గాల్లో టఫ్ ఫైట్ ఉంది..? ఎక్కడెక్కడ పక్కాగా కాంగ్రెస్ గెలుస్తుంది..? గతంలో అతి తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ కోల్పోయిన స్థానాలేంటి..? ఏయే నియోజకర్గాల్లో బీఆర్ఎస్ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయ్..? ఇలా అన్నింటినీ బేరీజు చేసుకుని పక్కా ప్లాన్‌తో అధిష్టానం ముందుకెళ్తోందట. దీంతో పాటు పక్కాగా కాంగ్రెస్ పెద్దలు గెలిచే కొన్ని అసెంబ్లీ స్థానాలేంటి..? అనేదానిపై సర్వేలు చేయించిందట. ఇందులో భాగంగానే మొదట అసెంబ్లీ స్థానాల్లో ఢీ కొట్టి ఆ తర్వాత పరిస్థితులను బట్టి పార్లమెంట్ స్థానాలుగా పోటీ చేయాలని రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్‌తో ఉన్నారట. అందుకే కొడంగల్‌లో నుంచే పోటీచేస్తానని ముందుగానే రేవంత్ చెప్పేశారట. రేవంత్ అక్కడ్నుంచి గెలిస్తే.. ఆ ఒక్కటైనా సరే పార్టీ దశ, దిశ మార్చొచ్చేమో అని అధిష్టానం భావిస్తోందట. ఒక్క రేవంత్ రెడ్డే కాదు.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అసెంబ్లీకి పోటీచేసినా ఆశ్చర్యపోనక్కర్లేదట. ఆ తర్వాత యథావిధిగా వారి పార్లమెంట్ స్థానాలనుంచి పోటీచేస్తారట. గత ఎన్నికల్లో కొడంగల్ నుంచి రేవంత్ ఎలా ఓడిపోయారు.. ఏ పరిస్థితుల్లో మల్కాజ్‌గిరి ఊహించిన రీతిలో గెలిచారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదేమో.!

కాంగ్రెస్ మాత్రమే కాదు.. బీజేపీ కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతోందని ఇప్పటికే వార్తలు గుప్పుమన్నాయి. తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ కూడా ఎమ్మెల్యేగా పోటీచేస్తారట. అలాగే.. ధర్మపురి అరవింద్ కిషన్ రెడ్డి లక్ష్మణ్ ఇలా బీజేపీ పెద్దలంతా ఎమ్మెల్యేలుగానే బరిలోకి దిగుతారని టాక్ నడుస్తోంది. మొత్తానికి చూస్తే.. బీఆర్ఎస్‌ను ఓడించాలని కాంగ్రెస్, బీజేపీ పెద్దలు భారీ వ్యూహాలతోనే ఉన్నారు సరే.. ఇది ఎంతవర్కవుట్ అవుతుందో. సీఎం కేసీఆర్‌కు రాజకీయ చాణుక్యుడిగా పేరుంది.. ప్రతిపక్షాలను ఢీ కొట్టడానికి ఆయన దగ్గర ఇంకేం బ్రహ్మాస్త్రాలు ఉన్నాయో..? అవన్నీ ఎప్పుడు అమల్లోకి వస్తాయో..? అని తెలుసుకోవడం అంత ఆషామాషీ కాదు. కాంగ్రెస్, బీజేపీ ప్లాన్‌లు ఏ మాత్రం వర్కవుట్ అవుతాయి..? ఈసారి కూడా కేసీఆర్ గెలిచి హ్యాట్రిక్ కొడతారో తెలియాలంటే ఎన్నికల వరకూ ఆగాల్సిందే మరి.


ప్రజా తపన
prajathapana.com


# నందమూరి బాలకృష్ణ, 'వీరసింహారెడ్డి'

## 54 సెంటర్లలో 50 రోజుల పూర్తి



ప్రతి వారం అనేక రిలీజులు స్క్రీన్‌ల కోసం పోటీ పడుతున్న నేపథ్యంలో, థియేట్రికల్ బిజినెస్ 2-3 వారాల వ్యవహారంగా మారింది. ఈ తరుణంలో సినిమా 50 రోజుల పాటు నాన్‌స్టాప్‌గా థియేటర్‌లో నడవడం అరుదైన, పెద్ద విజయం. నటసింహ నందమూరి బాలకృష్ణ వీరసింహా రెడ్డి సినిమా థియేటర్లలో విజయవంతంగా 50 రోజుల రన్ పూర్తి చేసుకుని, అన్ని వర్గాలకు సంబంధించిన అంశాలతో కూడిన మంచి కంటెంట్ చిత్రాలను పోటీతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఎల్లప్పుడూ ఆదరిస్తున్నారనే వాస్తవాన్ని నిరూపించింది. ఈ చిత్రం 23 డైరెక్ట్, 54 షిఫ్టింగ్ థియేటర్లలో ఈ ఫీట్ సాధించింది. ఇది బాలకృష్ణకు హయ్యెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. వీరసింహారెడ్డి పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కాదు. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో బ్రీత్ టేకింగ్ యాక్షన్ తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్, ఆకట్టుకునే డ్రామా సమపాళ్లలో ఉన్నాయి. బాలకృష్ణ తండ్రి కొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. శృతి హాసన్ కథానాయికగా నటించగా, హనీ రోజ్, వరలక్ష్మి శరత్‌కుమార్, దునియా విజయ్ కీలక పాత్రల్లో కనిపించారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఎస్ థమన్ ఒక చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించాడు. వీరసింహారెడ్డి బాలకృష్ణ, తమన్ కాంబినేషన్‌లో రెండవ బ్లాక్‌బస్టర్.







Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950